హైదరాబాదు ఎడిషన్

304154

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఉదయం *

హైదరాబాదు
మంగళవారం
3-2-1976

THE ANDHRA PATRIKA
Regd.H/HD-231

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 298
పుటలు : 6
వెల: 25 పైసలు

డి.ఎం.కె. మంత్రులపై ఆరోపణల దర్యాప్తుకు ఉన్నతస్థాయి సంఘం

రాష్ట్రపతికి తమిళనాడు గవర్నర్ సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : జర్నరల్ రం జనవరి 29న డి. ఎమ్. కె. ప్రభుత్వంలో మంత్రి త్వాన్ని రద్దుచేస్తూ రాష్ట్రపతి పాలన విధించిన డి. ఎమ్. కె. ప్రభుత్వంలో మంత్రి వర్గ సభ్యులు అవినీతి, అధికార దుర్వినియోగం మొదలైన తీవ్రమైన ఆరోపణలపై ఉన్నత స్థాయి సంఘం ద్వారా దర్యాప్తు జరిపించాలని తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా రాష్ట్రపతికి సిఫార్సు చేశారు.

దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకున్నప్పుడే ప్రజలలో నమ్మకం ఏర్పడుతుందని గవర్నరు ఈ సిఫార్సులో పేర్కొన్నారు. రాజ్యాంగంలో 356వ అధికరణంప్రకారం చర్యలు తీసుకోలేదని గవర్నరు రిపోర్టులో ప్రవేశ పెట్టారు.

రాష్ట్రపతి ప్రఖ్యాపనం సంబంధించిన కారణాలను డేకియాంగ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి లోక్‌సభ ముందు వుంచారు. రాజ్య సభలో మంత్రి శ్రీ వోప్ మెహతా ఈ రిపోర్టును సమర్పించారు.

కరుగానిధి మంత్రివర్గం అత్యవసర పరిస్థితి అధికారాలను దుర్వినియోగంచేసిందని, అత్యవసర పరిస్థితిలో తీసుకోవలసిన కేంద్రం ఆజ్ఞలను ధిక్కరించడం, అత్యవసర పరిస్థితి దుర్వినియోగం.

పార్టీని ప్రబలం చేసుకోడానికి ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసిందని, మంత్రి వర్గ సభ్యులలో అవినీతి విశ్వంఖలంగా ఉన్నదని ఈ రిపోర్టులో గవర్నరు స్పష్టం చేశారు.

డి. ఎమ్. కె. ప్రభుత్వం నిష్పక్షపాతమైన వైఖరి అవలంబించకుండ, నీతి—నిజాయతీలకు దూరంగా పరిపాలనసాగించడంలో ప్రజల్లో అసంతృప్తి ఆరంభమైందని, ఇటువంటిపరిస్థితిలో భారత రాజ్యాంగం ప్రకారం డి. ఎమ్. కె. ప్రభుత్వం కొనసాగడానికి ఎట్టి అవకాశం వుండదని, అధికరణం 356 ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని గవర్నరు సూచిస్తూ శాసన సభను రద్దు చెయ్యాలని సిఫార్సు చేసి వున్నారు.

ప్రజా బాహుళ్యంలో సంతృప్తి నెలకొనడానికి, నమ్మకం కలిగించడానికి ఈ మంత్రి వర్గ సభలపై ఉన్నతాధికార సంఘంచే దర్యాప్తు చెయ్యించాలని గవర్నరు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రితో సహా డి. ఎమ్. కె. నాయకులు రాష్ట్రంలో అస్వస్థతకైన పరిపాలనకు కారకులయ్యారని వారిపై మూడు ఆరోపణలను ఈ రిపోర్టులో గట్టిగా పేర్కొన్నారు. అవి —1. పరిపాలన, ఆర్థిక సంబంధమైన అసమర్థతలు 2. పార్టీకి సంబంధించిన వ్యవహారాలలో అధికార దుర్వినియోగం, 3. జాతీయ విధానాలు ప్రాథమిక నియమాలకు హాని కలిగించే ప్రవర్తన, అత్యవసర పరిస్థితి విషయంలో కేంద్రం ఆజ్ఞలను ధిక్కరించడం, అత్యవసర పరిస్థితి దుర్వినియోగం.

పార్టీని ప్రబలం చేసుకోడానికి ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేసిందని, మంత్రి వర్గ సభ్యులలో అవినీతి విశ్వంఖలంగా ఉన్నదని ఈ రిపోర్టులో గవర్నరు స్పష్టం చేశారు.

72 నుండి ఫిర్యాదులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : తమిళనాడులో డి. ఎం. కె. ప్రభుత్వం పార్టీ ప్రయోజనాల నిమిత్తం అధికార దుర్వినియోగానికి పూనుకున్నదనీ, దుష్పరిపాలన సాగిస్తున్నదనీ, అవినీతిలో మునిగి తేలుతున్నదనీ ఫిర్యాదులు అందిన మీదటనే రాష్ట్రపతి పాలన విధించబడిందని దేశయోగశాఖ సహాయమంత్రి శ్రీ వోంమెహతా రాజ్యసభలో ప్రకటించారు.

రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీ చేసిన ప్రకటన ప్రతిని సభవారి ముందు ఉంచిన మీదట ప్రసంగిస్తూ శ్రీ మెహతా తమిళనాడు ప్రభుత్వంపై ప్రజల నుండి ఫిర్యాదులు అందలేదనటం సరికాదు అన్నారు.

దేశయోగంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ ప్రకటన ప్రతిని లోక్‌సభకు సమర్పించారు.

రాష్ట్రపతి ఉత్తర్వు ప్రకటనలను ఉభయసభల ముందూ ఉంచిన సందర్భంగా న్యూఢిల్లీ సభ్యులు ప్రతిపక్షాలవా రందరూ అభిప్రాయాలు తెలియచేశారు

రాష్ట్రప్రభుత్వం పేర్పాటు వాదులను పోషిస్తున్నదనీ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో అధికారు విస్తరణ ధోరణులను ప్రోత్సహిస్తున్నదనీ కూడ ఫిర్యాదులు అందాయని శ్రీ వోంమెహతా తమ ప్రసంగంలో వెల్లడించారు. తమిళనాడు ముఖ్యమంత్రి మీదా, పలువురు మంత్రుల మీదా 1972 నుండి కేంద్రానికి ఫిర్యాదులు అందుతూనే వున్నాయి. అన్నా ద్రావిడ మున్నేట్ర కజగం నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మూడు విజ్ఞాపన పత్రాలను సమర్పించారు తమిళనాడు పరిస్థితిపై శ్రీ ఎం. భక్తవత్సలం నుండి ఒక సవివరమైన నివేదిక ఇటీవలే అందింది. పేర్పాటువాదులను, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో అధికార విస్తరణ ధోరణులనూ డి.ఎం.కె. సభ్యులు బహిరంగంగా ప్రోత్సహిస్తున్నట్లు ఈ నివేదికలో స్పష్టం చేయబడింది.'

'తమిళనాడు మాజీ మంత్రి శ్రీమతి సత్యవాణిముత్తు నుండి మరో నివేదిక కేంద్రానికి అందింది. హరిజన సంక్షేమ నిధులు యితర ప్రయోజనాలకు మళ్ళించబడుతున్నాయని ఆమె తమ నివేదికలో పేర్కొన్నారు.'

దేశంలోని ఇతర ప్రాంతాలలో అమలులో గల అత్యవసర పరిస్థితిని తమిళనాడులో అమలు జరుపటానికి సంబంధించి కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం సహకారం లభించలేదు.

ఈ విషయాలన్నీ రాష్ట్ర గవర్నర్ పంపిన నివేదికలో కేంద్రం దృష్టికి తీసుకొని రాబడ్డాయి. దాని పర్యవసానమే రాష్ట్రపతి పాలన. ఈ చర్య ద్వారా కేంద్ర ప్రభుత్వం తన రాజ్యాంగ హక్కులను దుర్వినియోగ పరచిందని ఏ విధంగా నైనా అనటానికి వీలులేదు' అని శ్రీ వోంమెహతా అన్నారు.

ఇటీవల తాము తమిళనాడు వెళ్ళినప్పుడు పాతకాంగ్రెస్‌లోని విలీనవాదులు తమ మీటింగుకు హాజరు కాకుండా డి. ఎం. కె. కార్యకర్తలచే అటకాయించబడటం తామస్వయంగా చూచామని ఆయన అన్నారు.

తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించటాన్ని శ్రీ గోరే విమర్శించారు.

లోక్‌సభలో జనతాపార్టీ సభ్యుడు శ్రీ హెచ్. ఎం. పటేల్, సి. పి. యం. సభ్యుడు శ్రీ దినేష్ భట్టాచార్య తమ వ్యతిరేకతను లాంఛనంగా నమోదు చేశారు.

ఫిబ్రవరి 15 న ఐక్యతా సమావేశం

మదరాసు, ఫిబ్రవరి 2: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. బారువా లూ 15 న మదరాసు వస్తారు. శ్రీ బి. మహాదేవస్‌పిల్లై నాయకత్వంలోని పాత కాంగ్రెస్‌లో అధికారరీత్యా విలీనం కావటానికి ఆలోజన ఏర్పాటు చేయబడిన ఐక్యతా సమావేశంలో వారు పాల్గొంటారు.

శ్రీ పిళ్ళై, తమిళనాడు కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీమతి టి. ఎస్.ఆనంద నాయకి వేరు వేరుగా చేసిన ప్రకటనలలో యీ సంగతి వెల్లడించారు.

ఈ ప్రకటనకుముందు తమిళనాడు కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. రామస్వామి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఐక్యతా సమావేశానికి హెచ్చు సంఖ్యలో హాజరు కావలసినదిగా పార్టీ కార్యకర్తలకు, విద్యార్థులకు, స్త్రీలకు, సామాజికాభివృద్ధి శ్రీమతి ఆనందనాయకి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ వాతావరణం

హైదరాబాదు, ఫిబ్రవరి 3:— జంటనగరాల వాతావరణం నిన్న ఈవిధంగా వుంది.

గరిష్ఠ ఉష్ణోగ్రత	31	సెం.
కనిష్ఠ "	15	సెం.
గాలిలో తేమ	31	శాతం.

హైదరాబాద్ నగరంలోని జూబిలీ హాలులో 2వ తేదీన జరిగిన జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ద్వితీయ స్నాతకోత్సవంలో ఛాన్సలర్, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ శ్రీ మోహన్ లాల్ సుఖాడియా, శ్రీ ఎన్. భగవాన్‌దాస్‌కు గౌరవ డాక్టరేటు బిరుదును బహూకరించారు.

చక్కెర ఫాక్టరీలకు చెరకు సరఫరా: ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 2 : భాండసారీ చక్కెర కర్మాగారాల్లోకంటే చక్కెర ఫాక్టరీలో నే రెండింతలు చెరకు ఎక్కువగా దిగుబడి వున్నందువల్ల, జాతీయావసరాలను దృష్టిలో వుంచుకుని, చక్కెర ఫాక్టరీలో రైతులు ఎక్కువ చెరకు మళ్ళించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనవలసి వస్తున్నదని నేడు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు వివరించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ సుంద పాటి నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానం చెబుతూ, నిజాం చక్కెర కర్మాగారంలో దిగుబడి 14 శాతం వుంటే, ఆ చుట్టుపట్ల వున్న భాండసారీ ఫాక్టరీలో 7 శాతమే వుంటున్నదనీ ఆయన అన్నారు. అటువంటప్పుడు భాండసారీ ఫాక్టరీల విస్తరణకు అనుమతిస్తే చక్కెర కర్మాగారాలు మూతపడతాయనీ, దిగుబడిలో సగానికిసగం కొరత జాతీయ స్థాయిలో భావించాలనీ ఆయన అన్నారు.

చక్కెర కర్మాగారాలకంటే భాండసారీ కర్మాగారాలనుంచి రైతులకు అధిక ధర లభిస్తుందనీ, ముఖ్యంగా నిజామాబాదు కర్మాగారాలనుంచి వారికి గిట్టుబాటయిన ధర లభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొనకుండా, బలవంతంగా భాండసారీ ఫాక్టరీలకు చెరకు సరఫరాను నిలపరాదనీ శ్రీయుతులు వి. శ్రీనివాస్, వంకా సత్యనారాయణ, పాను మంతరావు ప్రభృతులు విజ్ఞప్తిచేశారు.

చక్కెర కర్మాగారాలనుంచి నష్టాలు వస్తున్నాయనటానికి సమాధానంగా, చిత్తూరు జిల్లాలో గత సంవత్సరంలో సగభాగం ఆయా కర్మాగారాల ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాన్ని నిర్వహించవలసి ఇటీవల ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన జోక్యం చేసుకుంటూ, ఈ కార్యక్రమం కోసం కొనుగోలు పన్నులో సగభాగం మేరకు బడ్జెటులోనే కేటాయించడం జరుగుతుందని కూడా ఆయన అన్నారు.

వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు ఒక ప్రశ్నకు జవాబిస్తూ, భాండసారీ చక్కెర కర్మాగారాల నుంచి వసూలు చేసే పన్నులో కూడా 50 శాతం రోడ్ల నిర్మాణాన్ని వ్యయపరచాలని త్వరలో నిర్ణయించనున్నట్లు తెలియజేశారు.

అంతకుముందు ఆయన శ్రీ డి.వెంకటేశం ప్రధాన ప్రశ్నకు సమాధానంగా, చిత్తూరు సహకార సంచదార కర్మాగారం నుంచి 1971—72 నుంచి 1973—74 వరకు రు. 1.780 వేల కొనుగోలు పన్ను వసూలు చేయగా, అక్కడ రోడ్ల నిర్వహణ కోసం రు. 360 వేలు కేటాయించినట్లు పేర్కొన్నారు.

సూపర్ థర్మల్ కేంద్రం: ముఖ్యమంత్రి భరోసా

నైవేలీ ఎంపిక నిజం కాదని వివరణ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, ఫిబ్రవరి 2: దక్షిణాదిన నైవేలీలో సూపర్ థర్మల్ స్టేషన్ నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు పత్రికలో వచ్చిన వార్తలను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారాం నేడు శాసన సభలో ఖండించారు.

ప్రశ్నోత్తరాల సమయానంతరం శ్రీ వంకా సత్యనారాయణ (క 341వ నిబంధన క్రింద ప్రతిపాదించిన తీర్మానానికి సమాధానమిస్తూ, దక్షిణాదిలో ఆంధ్రప్రదేశ్‌కే ఈ ప్రాజెక్టును సాధించుకోవడానికి "గట్టిగా పోరాడి తీరుతాము" అని ముఖ్యమంత్రి, ఈ విషయమై ఆందోళన వెలిబుచ్చిన సభ్యులకు విస్పష్టమైన హామీ నిచ్చారు. ఇందులో విజయం సాధిస్తామనే దృఢవిశ్వాసంతో తా మున్నామన్నారు.

కేంద్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ కె. సి. పంత్ పార్లమెంటులో మూడు రోజుల క్రితం చేసిన ప్రకటనలో నాలుగు సూపర్ థర్మల్ కేంద్రాల కోసం స్థల నిర్ణయం జరిగిందనీ, దక్షిణభారతంలో నైవేలీ వాటిలో ఒకటనీ వచ్చిన వార్తలు తప్పుడు వార్తలనీ ముఖ్యమంత్రి అన్నారు. ఈ వార్తలు చూడగానే తాము పార్లమెంటులో జరిగిన చర్చను గూర్చి పూర్తి సమాచారం తెప్పించామనీ, అందులో ఆవిధంగా లేదనీ ఆయన చెబుతూ, రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రిని ఆ సమాచారం సభకు చదివి వినిపించమన్నారు.

ఆ సమాచారం తెప్పించడమే గాక, తాము స్వయంగా శ్రీ పంత్‌తో మాట్లాడామనీ, పత్రికల్లో వచ్చినట్లుగా నిర్ణయమేదీ దక్షిణాదిలో స్థలాన్ని గూర్చి జరగలేదనీ శ్రీపంత్ వివరం చేశారనీ శ్రీ రాజారాం అన్నారు. పార్లమెంటు నుంచి తెప్పించిన సమాచారాన్ని చదువుతూ, దేశంలో తూర్పు, పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో నాలుగు సూపర్ థర్మల్ కేంద్రాలు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిందనీ, వాటిలో భారీ థర్మల్ కేంద్రాల స్థల నిర్ణయ సంఘం సిఫార్సుల మేరకు ఉత్తర, తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లో స్థలాల నిర్ణయ మైందనీ మాత్రమే శ్రీ పంత్ అన్నట్లు, ఆయన పేర్కొన్నారు.

సూపర్‌థర్మల్ కేంద్రాల స్థాపనలో సహాయపడడానికి అంగీకరించిన ప్రపంచ బాంకు బృందం నిమిత్తం ఒక పరిశీలక బృందాన్ని ఢిల్లీకి పంపిందనీ, వారు నిన్న ఢిల్లీ చేరారనీ శ్రీ పంత్ తనకు తెలిపినట్లు శ్రీ రాజారాం చెప్పారు. వారితో చర్చలు జరిపిన తరువాతనే తుదినిర్ణయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశా రన్నారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఈ కేంద్రం రాదనే నిర్ణయానికి రావడానికి, ఆందోళన చెందడానికి ఆస్కారం లేదని మంత్రి అన్నారు.

నైవేలీని గూర్చి తమిళనాడుకు చెందిన ఒక సభ్యుని ప్రశ్నకై, సూపర్ థర్మల్ కేంద్రాలు ప్రాంతాని కొకటి చొప్పున ప్రతిపాదించాము గానీ రాష్ట్రాల వారీగా పెట్టడం సాధ్యంకాదని శ్రీ పంత్ పార్లమెంటులో స్పష్టీకరించారని శ్రీ రాజారాం అన్నారు. వాస్తవ పరిస్థితి ఇదయినప్పుడు "పత్రికల్లో వేరుగా వార్తలు రావడానికి గల కారణా లేమిటో తెలియదు" అని ఆయన వ్యాఖ్యానించారు.

అయితే నైవేలీకి అనుకూలంగా నిర్ణయమైపోయినట్లు లోగడ కేంద్ర ఆర్థిక మంత్రి (శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడా ప్రకటన ఎలా చేశారని శ్రీ వెములవాడ శ్రీకృష్ణ (క) ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ, ఇటువంటి ప్రకటనలను గూర్చి తాను స్వయంగా ప్రధానమంత్రి దృష్టికి తెస్తు, వీటివల్ల సూపర్‌థర్మల్ కేంద్రం స్థాపనకు అనుకూలమైన అన్ని కోణాలలో పుష్కలంగా వున్న ఆంధ్రప్రదేశ్ కేమ దెబ్బతినిపోతుందనీ అన్నారు. కేంద్రప్రభుత్వ [illegible] తమిళనాడులో లోగడ [illegible] బాగానే జరిగింది, ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గుతో విద్యుత్ కేంద్రం పెట్టితీరాలనీ, మహారాష్ట్ర మొదలగు ఇతర రాష్ట్రాలకు కూడా విద్యుత్ సరఫరా చేయాలిగనే స్థాయిలో ఆంధ్రప్రదేశ్ వున్నదనీ, 120 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసుకునే శక్తి ఏపనకు వుందనీ కూడా ప్రధానితో వాదించామని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో చాలా పట్టుదలగా వున్నదనీ, ప్రపంచబాంకు బృందం ఇక్కడికి రాగానే వివేదించడానికి టూకా సంక్షిప్తపరచి మన వాదాన్ని సిద్ధం చేయించామనీ కూడా ఆయన తెలియజేశారు. "దీని కోసం మేము గట్టిగా పోరాడుతాము" అని ఆయన చెప్పారు.

ఆఫీసరు ఆత్మహత్య

తిరుపతి, ఫిబ్రవరి 2 గుంటూరు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో ఆఫీసరుగా పనిచేస్తూ— ఆరు మాసాల క్రితం సస్పెండ్ అయిన శ్రీ ఎస్. అబ్దుల్ ఖాదర్ తిరుపతిలో నేడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టుగా తెలుస్తున్నది.

శ్రీ అబ్దుల్ ఖాదర్ పై డిపార్టుమెంటల్ గా కొన్ని నేరారోపణలు వున్నాయి. అతను మరణించే ముందు, తన మరణానికి ఎవరూ కారకులు కారని, ఒక పత్రికల స్టేహితుడికి రాసినట్టుగా రాయింది. పోస్టుమార్టం అయిన తర్వాత శవాన్ని శ్రీ ఖాదర్ స్వగ్రామమైన తూర్పుగోడ్డ పంపించారు. (స్వ. వి.)

ఫ్రాన్స్‌లో దధీచి

టేలేసె(ఫ్రాన్స్) , ఫిబ్రవరి 2: విరాలాలు అనేక రకాలు.నగదు ఇచ్చిన వారూ నగలు యిచ్చిన వారు, స్థిరచరాస్తులు యిచ్చిన వారూ అనేకులున్నారు. విశ్వ శ్రేయస్సు కోసం తమ శరీరాన్నే విరాళంగా యిచ్చిన దధీచి వంటివారు చాల అరుదు.

ఫ్రాన్స్‌లో దధీచి వంటి వ్యక్తి 77 ఏళ్ళక్రితం జన్మించాడు. ఆయన రెండేళ్ళ క్రితం తన శరీరాన్ని శాస్త్ర విజ్ఞానానికి అంకితం చేస్తున్నట్టు ప్రకటించారు. అంతవరకూ బాగానే వుంది. కాని ఎంతకూ చావురాండే. తీరా ఎక్కడో చచ్చిపోతే తన శరీరం శాస్త్ర విజ్ఞానానికి పనికి రాకుండా ఏ కాకుల కుక్కల పాలవుతుందో. ఈ ఆవేదన ఆయనలో అధికమైంది. ఇది పద్ధతి కాదనుకున్నారు.

ఫిబ్రవరి ఒకటవ తేదీన ఆయన నేరుగా స్థానిక విశ్వవిద్యాలయ వైద్య విభాగానికి వెళ్ళారు. అక్కడి అధికారిని కలిశారు. 'రెండేళ్ళ క్రితమే నేను నా శరీరాన్ని శాస్త్ర పరిశోధనకు నిరాటంకంగా యిస్తానని ప్రకటించాను. ఇపుడిక జాప్యాన్ని సహించలేను. నా శరీరం నెంటనే శాస్త్ర పరిశోధనకు అందుబాటయ్యేందుకు పిలుగా నన్ను నేను అంతం చేసుకున్నాను' అన్నారు. అంతే. ఆ మరుక్షణం పిస్టల్ తీసి తన తలలోకి పేల్చారు.

విశ్వవిద్యాలయం వారు ఆయన శరీరాన్ని స్వీకరించారు.

కనీస అవసరాలు: సాంకేతిక పట్టభద్రులకు ప్రసాద్ సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, ఫిబ్రవరి 2: అత్యవసర పరిస్థితి ప్రకటించిన అనంతరం దేశనిర్మాణ కార్యకలాపాల నిర్వహణలో నూతనచైతన్యధారం నూతనోత్సాహం కనిపిస్తున్నాయని నూనెనూ జేంధన నాయునంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. భాను ప్రసాద్ నేడిక్కడ అన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవం చేస్తూ, భారత్ వర్ధమాన దేశమని, మన ఆర్థిక రంగంలో ఇంకా అనేక విభాగాలలో అభివృద్ధి పరకాష్ఠ స్థాయిని చేరుకోవలసి వున్నదని ఆయన అన్నారు. స్వాతంత్ర్యసమరపోరాన్నా నంతరం పంచవర్ష ప్రణాళికల ద్వారా అభివృద్ధిని సాధించే కార్యక్రమం ప్రారంభించబడినదని, అయితే ఈ కార్యక్రమం కూడా ప్రతిసారుడికీ, కనీసావసరాలు అందించ గలిగే దశకు ఇంకా చేరుకోలేదన్నారు. సాంకేతిక పట్టభద్రులు ఈ లక్ష్య సాధనకు కృషిచేయాలని ఆయన ఉద్బోధించారు.

పంచవర్ష ప్రణాళికల వల్ల భారతీయ జీవనంలోని అనేక రంగాలలో బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించబడినదని, నిర్దిష్ట కాలాలు పుష్కలంగా పెరిగాయని ఆయన అన్నారు. ఇనాళ అభివృద్ధి చెందిన అనేక దేశాలలోకన్నా ఎక్కువమంది ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు ఈ దేశంలో తయారవుతున్నారని, శక్తిగా సాధిస్తే సంవత్సరానికి సంఖ్యలో అమెరికా రష్యా తరువాత భారత్ తృతీయాస్థానాన్ని సహిస్తాందని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పుడు 3 వేల పట్టణాలు గ్రామాలలో మాత్రమే విద్యుచ్ఛక్తి వున్నదని, అది ఇనాళ 1 లక్ష 50 వేల పట్టణాలు గ్రామాలకు విస్తరించ బడినదని, ఆహారోత్పత్తి రెట్టింపు, విద్యుదుత్పత్తి 15 రెట్లు పెరిగాయని ఆయన చెప్పారు. అయినా పెరుగుతున్న జనాభాకు నిత్యావసర వస్తువులకే కొరతవున్నదని మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను ఇంకా చేరుకోలేదని శ్రీ భాను ప్రసాద్ అన్నారు.

నేటి పారిశ్రామిక న్యాయస్థలో విద్యార్థులు ఏదో ఒక ప్రత్యేకరంగంలో నైపుణ్యాన్ని సంపాదించుకుంటే సరిపోదని, ఒక పరిశ్రమకు సంబంధించిన అన్ని రంగాలను గురించి తెలుసుకోవలసివున్నదని ఆయన సూచించారు.

ఒక ఇంజనీరింగ్ పట్టభద్రుడికి జీతం ఇవ్వడానికి, దేశానికి 50 వేలు ఖర్చవుతుందని, అతనికి ఉద్యోగం కల్పించడానికి పరిశ్రమ ఖర్చు కాగలదని ఆయన పేర్కొన్నారు.

మావో-చౌ మైత్రీబంధం

పెకింగ్, ఫిబ్రవరి 2: చైనా అధ్యక్షుడు మావోకు— కీ.శే. చౌఎన్‌లైకు మధ్యగల మైత్రి ఆప్యాయత ఎటిదో ఒకపాశ్చాత్య దౌత్య ప్రతినిధి వివరించారు. ఆయనకు ఈ విషయం చైనాఅధికారి ఒకరుచెప్పారు.

"మావో తన శరీర ఆరోగ్యం కూడా లెక్కచేయకుండా గొ చివరిరోజులలో ఆసుపత్రిలో ఆయన ప్రక్కనే కూర్చుండే వారు. జనవరి 8 ఉదయం గొ మరణానికి అరగంట ముందువరకూ కూడా మావో కూర్చునే వున్నారు. డాక్టర్లు గొ మరణం తథ్యమని గ్రహించగానే మావోను అక్కడనుంచి వెళ్ళిపో మనిందిగా గట్టిగా చెప్పారు.

"చౌ పెకింగ్ ఆసుపత్రిలోనే చనిపోయారు. జర్మన్లు ఆ ఆసుపత్రిని నిర్మించారు. అది ఒక పసుపు టిలోనే వున్నది. క్యాన్సర్ వ్యాధి ప్రారంభదశలోనే గుర్తించి చౌ ను ప్రత్యేకవసతులు గల దవాఖానాలో వుంచారు. అక్కడకు విదేశీ ప్రముఖులు కూడా వచ్చేవారు. తాను త్వరలో కార్ల్ మార్క్స్‌ను కలుసుకోబోతున్నానని ఒక పెద్ద మనిషితో చౌ ఎన్‌లై అన్నారు. రెండు రోజులలో ఆయనను ఆసుపత్రి 2 మార్చి నలిసి వచ్చింది. చివరి వారాలలో తను పాతసహచరులకోసం గొ కబురుపంపేవారు. అలాంటి వారిలో మావే ఒకరు ఆయన ఎంతస్నేహం నిర్మాణ. చౌ ను చూసిన చివరివ్యక్తి మావోయే. చైనా స్వరూపాన్నే మార్చి వేయునటిగిన 40 ఏండ్ల చౌ మావోల మైత్రి అలాంటిది."

శ్రీ చౌఎన్‌లై తుది రోజులకు సంబంధించిన ఈ వివరాలు బయటపెట్టడం వానికి అందడం ఇదే ప్రథమం.

ఫ్రంట్ ప్రభుత్వం పతనం తథ్యం: కేంద్రానికి హితేంద్ర నివేదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: జనతాఫ్రంట్ ప్రభుత్వం త్వరలోనే అంతరంగికంగావుంటున్న పరస్పర వైరుధ్యాల తాకిడికి కూలిపోగలదని కేంద్ర పార్టీనాయకులకు గుజరాత్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీహితేంద్ర దేశాయ్ స్పష్టం చేసినట్లు తెలిసింది.

శ్రీ దేశాయి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలో ఇవాళ సమావేశం చర్చలు జరిపారు. గత రెండు రోజులలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువాలోను, హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితోను సంప్రతించారు.

గుజరాత్ అసెంబ్లీ ఈనెల 9 న సమావేశం కావలసివున్నది. ఇంతవరకు ప్రభుత్వానికి మద్దతు నిస్తూ వచ్చిన కిస్తాన్‌మజ్దూర్ లోక్‌పక్షం శనెల 8 న అహమదాబాదులో సమావేశమవుతుంది. ఫ్రంట్‌తో తన సంబంధం గురించి పునఃపరిశీలన గానిస్తుందని తెలిసింది.

ఈ పార్టీ రద్దు అయ్యే అవకాశాలను ఇక్కడి గుజరాత్ నర్మాలవారు త్రోసిపుచ్చడం లేదు. సభ్యులకు భవిష్యత్తు నిర్ణయించుకోవడంలో స్వేచ్ఛ నివ్వవచ్చునని కూడా భావించబడుతున్నది.

నిన్న సాయంత్రం నిజేశ్వరులతోమాట్లాడుతూ శ్రీ హితేంద్ర దేశాయ్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలనిగాని, అసెంబ్లీని రద్దు పరచాలనిగాని ప్రదేశ్ కాంగ్రెసు కోరనే లేదని చెప్పారు.

ప్రశ్నలకు సమాధానమిస్తూ, జనసంఘంలో పాత కాంగ్రెసు సంబంధం పెట్టుకున్న తీరు పాత కాంగ్రెసు కార్యకర్తలకు సంతృప్తినివ్వడం లేదని వార్త లందినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల ఫలితాలు ఫ్రంట్ ప్రభుత్వంపై విశ్వాస రాహిత్య ప్రకటనగానే భావించవలసి ఉంటుందని స్పష్టం చేశారు.

పంచాయతీ ఎన్నికలలో దౌర్జన్య సంఘటనలు గురించి గుజరాత్ కాంగ్రెసు నియమించిన దర్యాప్తు సంఘం తమ నివేదికలో 478 మంది గాయపడ్డారని, 5 గురు చనిపోయారని తెలిపింది. 9 మంది సభ్యులు గల ఈ సంఘానికి అధ్యక్షులు శ్రీ హెచ్. కె. టాకూర్. ఈయన ఒక న్యాయవాది. నివేదికను ఖిలేఖరులకు శ్రీ హితేంద్రదేశాయ్ విడుదల చేశారు. నివేదికను దేశీయాంగ మంత్రికి సమర్పించినట్లు చెప్పారు.

చమురు అన్వేషణకు వ్యూహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: చమురు అన్వేషణకు ఒక దీర్ఘకాలిక వ్యూహం రూపొందించబడుతున్నది. దీని ననుసరించి దేశంలో కూడాయిల్ ఉత్పత్తి బాగా పెరుగుతుంది.

ఈ విషయాన్ని పెట్రోలియంమంత్రి శ్రీ కె. డి. మాలవియా చర్చలు సాగిస్తారు. ఈచర్చలు రేపుబొంబాయిలో మొదటి విడత ప్రారంభమవుతాయి. చమురు, ఇంధనవాయువు సంఘం చెయిర్మన్, ఇతర ఉన్నతస్థాయి సాంకేతిక అధికారులు ఈ చర్చలలో పాల్గొనగలరు.

ఆ పిదప శ్రీ మాలవియా ఈ సంఘం ప్రధాన కార్యస్థానంవున్న డెహ్రాడున్ వెడతారు. అక్కడ వ్యూహంలో చమురు అ

భారత ప్రభుత్వము

తంతి తపాలా శాఖ

సర్కిల్ టెలిగ్రాఫ్ స్టోర్స్ డిపో, సికింద్రాబాదు—500025 నుండి ఈ క్రింద తెలిపిన స్థలములకు 1—4—76 నుండి 31—3—77వ తేదీ వరకు టెలికమ్యూనికేషన్ స్టోర్సును మోటారు లారీల ద్వారా రవాణా చేయుటకు సీలువేసిన టెండర్లు 23—2—76 తేదీ సాయంత్రం 3 గంటల వరకు డైరక్టర్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాదువారిచే కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదేరోజు సా. 4 గం.లకు తెరువబడును.

1. ఆదిలాబాదు	12. కరీంనగర్	22. రాజమండ్రి
2. ఆలంపూరు	13. ఖమ్మంమెట్టు	23. రాపుంపాలెం
3. అనంతపూర్	14. కర్నూలు	24. శ్రీకాకుళం
4. ఆనకాపల్లి	15. మచిలీపట్టణం	25. తాడేపల్లిగూడెం
5. ఏలూరు	16. మహబూబ్‌నగర్	26 తెనాలి
6. చిత్తూరు	17. నంద్యాల	27. తిరుపతి
7. కడప	18. నెల్లూరు	28. విజయవాడ
8. ఏలూరు	19. నిజామాబాదు	29. విశాఖపట్టణం
9. గుంతకల్లు	20. ఒంగోలు	30. విజయనగరం
10. గుంటూరు	21. ప్రొద్దుటూరు	31. వరంగల్
11. హనీనాడ		

ఏదైనా పోస్టు ఆఫీసులో రు. 2 లు చెల్లించి పొందిన రశీదును దాఖలుపరిచి టెండరు ఫారములు మరియు నియమ నిబంధనలను అసిస్టెంటు ఇంజనీరు, సర్కిల్ టెలిగ్రాఫ్ స్టోర్సు డిపో, సికింద్రాబాద్—500025 వారి నుండి పొందవచ్చును.

davp 711(448)/75

ప్రకటన

టిటాఘర్ (24 పరగణాలు) లో ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు ఎ. ఎర్రా లప్పారావు మా న్యూ ఏజెంటుగా నియమింపబడినారు.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

వేలము ప్రకటన

ఆర్.ఎస్. సిరవ్సస్, సెస్‌బ్రోకర్, నెం: 50 బజారు వీధి, తిరుపతి. లైసెన్స్ నెం: 20 సి. జి. ఆర్ పరిధిలోనున్న వాయిదా పోయిన కుదువ సగలను తిరుపతి, బజారు వీధి, నెం. 50 వద్ద 15—2—76 తేదిన ఉదయం 10 గంటలనుండి బహిరంగముగా యేలం వేయబడును.

నటకల శ్రీరాములు శెట్టి
ప్రభుత్వము అనుమతించిన యేలందారు.
నెం.12—6—144, బజారువీధి, చిత్తూరు.

ప్రకటన

జూలూరి వీరేశలింగం కమర్షియల్ కార్పొరేషన్

ది బాంబే డైయింగ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కం. లిమిటెడ్, బొంబాయి వారికి ఆంధ్రప్రదేశ్‌కు (కోస్తా ప్రాంతం మినహా) ప్రాంతీయ డిస్ట్రిబ్యూటర్లు

"జూలూరి మేన్షన్", జనరల్ బజార్,

సికింద్రాబాద్.

ఫోన్ నెం.: ఆఫీసు: 72333 రెసిడెన్స్: 73500

★

పైన పేర్కొన్నట్టి ఫర్మ్‌లో భాగస్వాములుగా వున్నట్టి దిగువ తెలిపిన వ్యక్తులు 31—1—1976 తేదీ నుంచి తమ భాగస్వామ్యము నుండి విరమించుకొన్నారని యిందుమూలముగా తెలియజేయడమైనది.

	పేరు	తండ్రి పేరు	నివాసం
1	శ్రీ పల్లె వీరారెడ్డి	నారాయణరెడ్డి	కుషాయిగూడ, హైదరాబాద్.
2	శ్రీ పుప్పల యాదగిరిరెడ్డి	నరసింహారెడ్డి	—డిటో—
3	శ్రీ పల్లె కృష్ణారెడ్డి	ముత్యంరెడ్డి	—డిటో—

1—2—1976 తేదీనుండి ఈ దిగువ తెలిపిన భాగస్తులు వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు.

1 శ్రీ జూలూరి వీరేశలింగం 2. శ్రీ జూలూరి నాగరాజు
3 శ్రీ బామ కాశీనాథ్ 4. శ్రీ గుండా నాగభూషణం

సికింద్రాబాద్, తేది 31—1—1976.

B.A.P.

హర్యానా స్టేట్ లాటరీస్ నోటిఫికేషన్

తేది 30 జనవరి 1976

నెం DOL / HR / 76/812.:— తేది 30—1—1976 న పంచాయత్ భవన్ హాల్, సెక్టర్—18, చండీఘర్ అను హోదాలైన జిల్లా సమక్షమున హర్యానా స్టేట్ లాటరీస్ 75 వ డ్రా ఫలితములు ఈ క్రింద ప్రకటించబడినవి.

1 వ బహుమతి (1) రు. 1,00,000 సి—587199
కన్సోలేషన్ బహుమతి (4) రు 500 ఒక్కొక్కటి బి—587199 సి—587199 డి—587199 ఇ—587199
2 వ బహుమతి (1) రు. 10,000 డి—559682
కన్సోలేషన్ బహుమతి (4) రు 100 ఒక్కొక్కటి ఎ—559682 బి—559682 సి—559682 ఇ—559682
3 వ బహుమతి (1) రు. 4,000 ఇ—659239
4 వ బహుమతి (5) రు. 500 ఒక్కొక్కటి ఎ—571359 బి—661816 సి—605624 డి—609336 ఇ—559767
5 వ బహుమతి రు 40 ఒక్కొక్కటి (ఏ. బి. సి. డి. ఇ. సీరీస్ లన్నింటిలోనూ యీ క్రింది అంకెలతో అంతమయ్యే అన్ని టిక్కెట్లకు వర్తించును.)

సీరీస్—ఎ	సీరీస్—బి	సీరీస్—సి	సీరీస్—డి	సీరీస్—ఇ
939	853	327	450	336
654	686	011	296	034
728	201	735	866	480
297	656	651	282	444
354	926	997	254	210

14-1-75 మరియు 21-1-75 తేదీ బుధవారముల యందు జరిగిన మినీ డ్రా ఫలితములు

1 వ బహుమతి (2) రూ. 10000 ఒక్కొక్కటి సి—591808 డి—663507
2 వ బహుమతి (2) రు. 4000 ఒక్కొక్కటి. బి—641632 సి—559687
మూడవ బహుమతి (80) రు. 40 ఒక్కొక్కటి (ఏ, బి, సి, డి, ఇ, సీరీస్ అన్నింటికి వర్తించును)

539065	553825	555889	555650	560689	575600	580967	583214
599486	591271	609432	610600	635737	645636	651922	663949

ప్రథమ డ్రాయొక్క మొదటి & రెండవ బహుమతులు పొందిన టిక్కెట్లుగలవారు తమ టిక్కెట్లను స్వయంగావచ్చి ది డైరెక్టర్, హర్యానా స్టేట్ లాటరీస్, చండీఘర్‌వారికి దాఖలుచేయవలెను. మిగిలిన బహుమతిదారులు తాము గెలుపొందిన టిక్కెట్లవెనుకభాగమున తమ సంతకముతోనవోవూర్తి విలాసమును వ్రాసి దానితోపాటు సింపుల్ అడ్వాన్సు రశీదు జతపర్చి రిజిస్టరు పోస్టులో పంపవలెను. 28.2.1976 తేదీనగాని లేక అంతకు ముందుగాని అన్ని గెలుపొందిన టిక్కెట్లను దాఖలు చేయవలయును. నఖలీ గాని మోసముగా అయిన టిక్కెట్లనుగాని బహుమతికి అంగీకరింపబడవు.

గమనిక:— డ్రా ఫలితములు దినపత్రికయందు ముద్రించేటప్పుడు ఏవైనా పొరబాట్లు లేక తప్పు వచ్చినప్పుడు డైరెక్టర్ ఆఫ్ హర్యానా స్టేట్ లాటరీస్‌కు ఎంతమాత్రం బాధ్యత లేదు.

హెచ్చు అమ్మకం ద్వారా గెలుపొందిన ఏజంట్లు:

వరుస నెం.	పేర్లు	మొత్తం రూ. లు.
1.	మెసర్స్ సహా ఏజన్సీస్, హరిమందిర్ రోడ్, హిరాపూర్, ధన్‌బాద్:	5509
2.	శ్రీ ఎస్. ఎస. మూర్తి, 12, మోహన్‌సింగు స్ట్రీట్, కన్నాట్ ప్లేస్, న్యూఢిల్లీ.	1759
3.	మెసర్స్ పిరా ఏజన్సీ, 173, ఎం. జి. రోడ్, కలకత్తా—7.	1250
4.	శ్రీ ఎ. కర్‌మార్‌కర్, 10, ఆర్మీనియన్ వీధి, కలకత్తా—1.	1140
5.	శ్రీ కె. హెచ్. పటేల్, మెసర్స్ పటేల్ ఏజన్సీ, 1020/బి, దానమల్తూర్ పోర్ ఎదురుగా, రిలీఫ్ రోడ్, అహమదాబాద్.	1010
6.	శ్రీ ఎ. సి. ఖురానా, 3, కుర్షీద్ మార్కెట్, సాదర్‌బజారు, ఢిల్లీ:	500
7.	శ్రీ ఎస్. పాల్, 13/1, ఎం. జి. రోడ్డు, కలకత్తా:	500
8.	శ్రీ ఎం. రాయ్, 1/1, ఎ. పి. సి. రోడ్, కలకత్తా:	100
9.	శ్రీ సత్‌లాల్, సత్ లాటరీస్ ఎంపోరియమ్ క్లాక్ టవర్, లూధియానా పంజాబ్.	103

మరుసటి 75 వ డ్రా యొక్క ఆకర్షణ: — 7600 బహుమతులలో రు 4,50,000

డ్రా జరుగు తేదీ: 29-2-1976

మినీ డ్రాలు తేదీ 14—1—76 మరియు 21—1—76 లో జరుగును. మొదటి బహుమతి రు. 10000ఒక్కొక్కటి. రెండవ బహుమతి రు. 4000 ఒక్కొక్కటి. మరియు వేలసంఖ్యలో ఇతర బహుమతులు.

ప్రతి ఒక్క 1000 టిక్కెట్లకు 5 లక్కీ బహుమతులు గ్యారంటీ.

ఇంతవరకు 3.23 కోట్ల రూపాయలను 1,31,637 మంది బహుమతులు గెలుపొందిరి.

ఈసారి మీరే గెలుపొందవచ్చును.

ఎస్. ఎల్. ధాని, డైరెక్టర్, హర్యానా స్టేట్ లాటరీస్, చండీఘర్.

NuAge

ఆకాశవాణి

మంగళవారం - ఫిబ్రవరి 3

హైదరాబాదు-ఎ

ఉ. 6—10 భక్తిరంజని ఎస్. ఎస్. రాజశేఖరం కృతులు 7—30 చిత్రసీమ 8—25 పద్య పఠనం 8—30 కె.రాజలక్ష్మి : గానం.

మ : 11—45 ఉన్నత పాఠశాలకు తొమ్మిదవ తరగతి విద్యార్థులకు తెలుగు పాటం భరతుడు—నాటిక—రచన: ఆర్. సుబ్బరాయ. వి. బందారు నవ్య నటనం. 12—05 కె. రాజలక్ష్మి : గానం12—20 హిందీపాటం 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చిత్రసీమ 1—20 పాడి—పంట వాతావరణ సూచన 1—30 వనితావాణి 2—10 ఫారిన్ స్కూల్స్: 2—30 ప్రసార సమాప్తి.

సా : 5—30 ఈపాట నేర్చుకుందాం 5—45 సంగీత సుధ : సేతురామన్, పాన్నుస్వామి నాదస్వరం 7—45 ఈనాటి విషయం 8—00 నాటిక 8—30 భారత భారతి 8—45 మన రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు— డా: సి. వి. రమణి ప్రసంగం 9—30 నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ టాక్స్ 9—45 రాగం, తానం, పల్లవి నూకల చిన సత్యనారాయణ గానం.

హైదరాబాదు-బి

ఉ: 6—40 వేణ్ణర లల్లా తేరె నామ్, కృష్ణాకళ్ళ, మన్నాడే, ఆశా భోస్లే, మహమ్మద్ రఫీ9—05 హిందూస్థానీ సంగీతం.

మ : 1—45 వాద్య సంగీత్ 2—00 ఫిల్మీగానే 2—30 స్త్రీల కార్యక్రమం (హిందీ)

రా : 8—05 విశ్వ కల్యాణ్ కీ ఉపాసక్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మం: హిందీప్రసంగం 8—25 వాద్య సంగీత్ 8—35 సుగమ్ సంగీత్, 9—00 హిందూస్థానీ సంగీతం 9—30 నైరంగ్.

యువవాణి

ఉ : 7—05 కర్ణాటక సంగీతం7—20 పేప్స్ అండ్ పెడాస్, 7—50 రేడియో కళాశాల, నిత్య జీవితంలో విజ్ఞాన శాస్త్రం భవుతిక శాస్త్రం : ప్రసంగం 8—30 భరత్ కలామే పాక్ (గణ్జే).

సా : 5—30 ఉర్దూ కార్యక్రమం 6—10 హిందూస్థానీ సంగీతం పి. ప్రేలత: సితార్ 6—25 స్ట్రెస్ట్ మ్యూజిక్ లెట్స్ లిజ టుగెదర్ 7—0 రంగు రంగు చిత్రసీమ, ప్రేలోకం.

విజయవాడ

ఉ : 6—10 భక్తిరంజని దేవభక్తిగేయం రామదాసు కీర్తనలు సుబ్బరాయ శర్మ 6—30 ఆధ్యాత్మ సంగీతము : పెంటయ్య 7—4 త్రతరంగిణి 8—25 కొత్త పుస్తకం 8—30 ఎమ్. సత్యనారాయణ రావు సి. నిర్మలాపాల్ ప్రసంగం సముద్రాన్ని నమ్ముకున్నాం— జాలరి జీవన : రూపం: లక్ష్మీరాజా.

మ : 6—30 యువవాణి పనిగౌరవం— క్రమ గౌరవం : వి. అన్న పూర్ణ ప్రసంగం 8—00 బసివి, —నాటిక రచన : వి. వి. ఎల్. పరసింహారావు

విశాఖపట్టణం

ఉ :6—05 భక్తి రంజని (ఆంధ్ర స్తం. వృంహ రాగం. ధ్యానంటి సూర్యనారాయ తాను తులు, పుష్పాంజలి—భక్తి గేయాలు 7—30 సుబద్ధ సంగీతం : కె. భ్రమనాథం: వీణ 7—45 ఆరాధన హిందీ భక్తి గేయాలు.

మ : 12—05 మధు మంజరి 12—40 కార్మికుల కార్యక్రమం 1—00 చెంబై వైద్యనాథ భాగవతార్ : గానం (మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

రా : 8—30 స్వరమాలిక (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

ఉ : 7—30 కర్ణాటక సంగీతం సావలి కృష్ణమూర్తి : నాదస్వరం 8—30 చిత్ర మంజరి.

మ : 12—05 చిత్రలహరి 1—00 కర్ణాటక సంగీతం : సావలి కృష్ణమూర్తి : నాదస్వరం.

సా : 6—25 స్థానిక ప్రకటనలు 6—50 రాయల సీమ ధరలు, వాతావరణం 8—30 ఆర్. ఎస్. సుదర్శనం కథానిక (మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

మద్రాసు-ఎ

8—20 టి. కె. రాధాకృష్ణన్ : వేణువు, విత్తూర్ గోపాల కృష్ణన్ : వయొలిన్, రామనాథపురం ఎమ్. ఎస్. కందస్వామి : మృదంగం.

మద్రాసు-బి

మ : 1—30 గానలహరి, సినిమా పాటలు, శ్రోతల లేఖలు.

క్రీడారంగం

ఆసియాబాడ్మింటన్ పోటీలు: 20 దేశాలు పాల్గొనే సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 1: భారత్ బాడ్మింటన్ సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర బాడ్మింటన్ సమాఖ్య నిర్వహించనున్న 4వ ఆసియా బాడ్మింటన్ పోటీలో సుమారు 20 దేశాలు పాల్గొనబోతున్నాయి. ఈ పోటీలు అక్టోబర్ 20 నుంచి డిసెంబర్ 7 వరకు ఇక్కడ జరుగుతాయి.

నిరుటి ప్రపంచ విజేతలు ఇండోనేసియాతో పాటు ఆధికార ప్రపంచ చాంపియన్సు చైనాజట్టు కూడ రాబోతున్నాయి. ఈ పోటీలకు వచ్చే ఇతర దేశాలు: బర్మా, బంగ్లాదేశ్, కంబోడియా, హాంగ్‌కాంగ్, ఇరాన్, జపాన్, మలేసియా, నేపాల్, పాకిస్తాన్, ఫిలిప్పైన్స్, సింగపూర్, ఇండియా శ్రీలంక, థాయ్‌లాండ్ మరియు వియత్నాం.

మాంట్రియల్ ఒలింపిక్స్ హాకీలో 12 దేశాలు పాల్గొనే సూచన

కన్నౌజ్ (ఫ్రాన్స్), ఫిబ్రవరి 2: అంతర్జాతీయ హాకీ సమాఖ్య గత మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న సమావేశాలు నిన్న ముగిసాయి. మాంట్రియల్‌లో జరిగే పోటీలలో మొత్తం 12 దేశాలు పాల్గొంటాయని, సమాఖ్య తెలియజేసింది. పూల్స్ విభాగంగా జరిగే ఈ పోటీలలో 12 దేశాలు ఈ క్రింది విధంగా ఆడతాయి.

పూల్ 'ఎ': ఇండియా, ఆస్ట్రేలియా, హాలండ్, మలేసియా, అర్జంటీనా, కెనడా. పూల్ 'బి': పాకిస్తాన్, పశ్చిమ జర్మనీ, న్యూజిలాండ్, స్పెయిన్, కీన్యా, బ్రిటన్ లేక బెల్జియం.

బెల్జియం—బ్రిటన్‌లమధ్య మార్చి 19, 20, 21 తేదీలలో 3 పోటీలు జరుగుతాయి. ఈ పోటీలలో గెల్చిన జట్టు మాత్రమే పూల్ 'బి' లో పాల్గొంటుంది.

రైళ్ల రాకపోకలు

హైదరాబాదు

	పోక	రాక
పుర్లి హైదరాబాద్ పాసింజరు	5.50	18.50
విజయవాడ పాసింజర్	6.15	22.05
రాయచూర్ పాసింజర్	8.25	10.45
నాగపూర్ పాసింజర్	9.15	17.10
మద్రాసు ఎక్స్‌ప్రెస్	16.15	8.30
విజయవాడ పాసింజర్	17.15	10.05
పూనే పాసింజర్	18.25	19.50
గోదావరి ఎక్స్‌ప్రెస్	19.15	7.20
దక్షిణ ఎక్స్‌ప్రెస్	20.10	6.35
బొంబాయి ఎక్స్‌ప్రెస్	21.20	5.18
పుర్లి హైదరాబాద్ పాసింజర్	23.00	9.50

సికింద్రాబాదు

(బ్రాడ్‌గేజి)	పోక	రాక
కృష్ణా ఎక్స్‌ప్రెస్	6.50	19.50
విజయవాడ పాసింజర్	7.25	20.20
రాయచూర్ పాసింజర్	7.40	11.35
జయంతి జనతా	9.10 (మంగళ, శని.)	13.20 (సోమ, శు(క్ర.)
నాగపూర్ పాసింజర్	10.15	16.05
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	13.55	12.50
మద్రాసు ఎక్స్‌ప్రెస్	17.00	7.35
పూనే పాసింజర్	17.35	21.30
విజయవాడ పాసింజరు	18.10	9.15
గోదావరి ఎక్స్‌ప్రెస్	19.45	6.30
బొంబాయి ఎక్స్‌ప్రెస్	20.40	6.05
దక్షిణ ఎక్స్‌ప్రెస్	20.55	5.40
పుర్లి హైదరాబాద్ పా.	22.00	10.50

మీటరుగేజి	పోక	రాక
ద్రోణాచలం పాసింజర్	6.10	20.40
మన్మాడ్ పాసింజర్	6.20	21.55
మహబూబ్‌నగర్ పా.	8.50	18.10
నిజామాబాదు పాసిం	10.40	15.15
వెంకటాద్రిఎక్స్‌ప్రెస్	15.35	11.30
అజ్మీర్ పాసింజరు	15.50	11.25
అజంతా ఎక్స్‌ప్రెస్	20.15	10.35
మన్మాడ్ పాసింజరు	21.40	5.05
గుంటూరు ఎక్స్‌ప్రెస్	22.15	5.20

కాచిగూడ

	పోక	రాక
మన్మాడ్ పాసింజర్	5.40	22.45
ద్రోణాచలం పాసింజర్	6.29	19.55
మహబూబ్‌నగర్ పాసింజరు	9.18	17.38
అజ్మీర్ పాసింజరు	15.10	12.05
వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	15.52	11.00
కర్నూలు పాసింజరు	16.40	9.45
అజంతా ఎక్స్‌ప్రెస్	19.35	11.15
మన్మాడ్ పాసింజరు	20.55	5.45
గుంటూరు ఎక్స్‌ప్రెస్	22.43	4.40

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు ఇండియన్‌ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ హోమియోపతీ (సెకండ్ ఫ్లోర్) 3/186, మవుంట్ రోడ్, మద్రాసు — 600002

నోటీసు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ IV సర్వీసెస్ పాత పరీక్ష పేపర్లు (1957—1973) జవాబులతో (ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డ్)1976ముద్రణ వెల రు.15—నవ్యసీత కోటిపల్లి, రాజమండ్రి 1

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయి, ఫిబ్రవరి 2: ఈ రోజు ఒపెనింగు ధరలు ఇట్లా వున్నాయి: స్టాండర్డ్ బంగారం(రెడి) రూ. 540—00 వెండి రెడి) రూ 1098—00 కలకత్తా—వెండి (రెడి)రూ. 110—00

హైదరాబాద్‌లో

హైదరాబాదు, ఫిబ్రవరి 2:— వెండి టిలో—కొన్న ధర రు. 1090—00
అమ్మకపు ధర 1100—00
„ 10 గ్రాములు రు. 11—50
బంగారం తులం కొన్నధర రు. 624—00
అమ్మకపు ధర రు. 628—00

వేలము ప్రకటన

ఐ. ఎస్. కమలాఛాయిజ్లైయిస్ సెస్‌బ్రోకర్ నెం. 18—2—67 కొర్లగుంట, తిరుపతి, లైసెన్స్ నెం: 49. సి.జి.ఆర్. పరిధిలోనున్న వాయిదాపోయిన కుదువ సగలను తిరుపతి, పిల్లపిధి నెం. 9—3—120 నుండి 9—2—76 తేదిన ఉదయం 10 గంటలనుండి బహిరంగముగా యేలం వేయబడును.

నటకల శ్రీరాములు శెట్టి,
ప్రభుత్వము అనుమతించిన యేలందారు.
నెం:12—6—144 బజారు వీధి చిత్తూరు.

భారత ప్రభుత్వము

తంతి-తపాలా శాఖ

తేదీ 1.4.76 నుండి 31.3.77 వరకుగల కాలమునందు అసిస్టెంటు ఇంజనీరు, సర్కిల్ టెలిగ్రాఫ్ స్టోర్సు డిపో, సికింద్రాబాద్‌నకు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ పరిధిలో టెలికమ్యూనికేషన్ స్టోర్సును మోటారు లారీల మీద చేరవేయుటకు డైరెక్టర్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్ వారి చేత సీలువేసిన టెండర్లు తేదీ 23.2.76 సా. 3 గం.వరకు అందుకొనబడి అదే దినమున సా. 4 గం.లకు తెరువబడును. టెండరు ఫారములు, షరతులు మరియు నిబంధనలు పొందగోరువారు వానిని అసిస్టెంటు ఇంజనీరు, సర్కిల్, టెలిగ్రాఫ్ స్టోర్సు డిపో, సికింద్రాబాద్ — 500025 వారినుండి, సెట్టు ఒకటికి రు. 2 యే పోస్టాఫీసులో గాని చెల్లించి పొందిన రశీదును దాఖలుపర్చి పొందవచ్చును.

davp 711(451)/75

శ్రీకాకుళం మునిసిపాలిటి

మున్సిపల్ ఆఫీసు, శ్రీకాకుళం

R C.No.459/76 A3 dt. 28-1-76

శ్రీకాకుళం మ్యునిసిపల్ పరిధిలో 1976—77వ సం. కు హార్కెట్టులు, స్లాటర్ హౌసులోను, ఫీజు వసూలు చేసుకొను హక్కు మరియు నాగావళి రేవులో నాకలు త్రిప్పుకొనుట, మాంసపు దుకాణములు ఆక్రమించుకొను హక్కు, మ్యునిసిపల్ కోనేరులలో చేపలు పట్టుకొను హక్కు కొన్ని మార్కెట్టు గోడవుసులు ఆక్రమించుకొను హక్కు వగయిరాలు మ్యునిసిపల్ ఆఫీసు నందు తే. 25.2.1976వ బుధవారము ఉదయం 10.30 గం. ల నుండి మరియు అవసరమున్న తదుపరి వాయిదా వేయబడిన దినములలోను, కమిషనరు గారిచే గాని వారి అధికారము పొందినవారిచేగాని బహిరంగ వేలము వేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. మిగిలిన వివరములు మ్యునిసిపల్ ఆఫీసులో ఆఫీసు పనివేళలు వేళలో పొందవచ్చును.

(సం.) డి.వి.రామానాయుడు,
కమీషనరు మరియు స్పెషలాఫీసరు,

వేలం నోటీసు

లారీ నెంబరు ఎ. పి. వి. 9939 జెడ్‌పార్టీ (1970మోడలుగలలారీ)కండిషనులోనున్నది ది 5—2—76 గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఆంధ్రా ఫైనాన్సు అండ్ జనరల్ ఏజన్సీస్ (కాకినాడ) ఆఫీసువద్ద వేలం చేయబడును, పాటలో పాల్గొనదలచినవారు పాట ప్రారంభించుటకు ముందు రు. 2000 (అక్షరాల రెండువేల రూపాయలు మాత్రమే) డిపాజిట్టు చేయవలెను, పాట భాయువరచిన వెంటనే ¼ వంతు సొమ్ము కట్టి మిగిలిన బ్యాలన్సును 48 గంటలలో వసూలు ఇచ్చి బండిని తెలివరి తీసుకొనవలెను. బండిని చూచుకొనదలచినవారు, ఆంధ్రాఫైనాన్సు అండ్ జనరల్ ఏజన్సీస్ ఆఫీసు పనిచేయు సమయములో ఎప్పుడైనను చూచుకొనవచ్చును. పాటను భాయువరచుటకుగాని, లేక రద్దుచేయుటకుగాని ఏ కాలమందైనను మేనేజిమెంటుకు సర్వహక్కులుగలవు.

ఆంధ్రా ఫైనాన్సు అండ్ జనరల్ ఏజన్సీస్,
మెయిన్ రోడ్, కాకినాడ—1.
ఫోను : 3755 (ఆఫీసు) 3588(ఇల్లు)

ప్రకటన

విజయవాడకృష్ణలంకలోనుండిన రివిన్యూ వార్డు 10 బ్లాకు నెం. 10 ఎస్. టి.ఎస్. నెం. 310 ఆసెస్మెంటు నెం. 28324 డోర్ నెం. 41—27—67 గలదియు తూ. మునిసిపల్ రోడ్డు ద. వసుపులేటి కోటయ్య ఇల్లు ప.ఎస్.మబ్బారావుగారిఇల్లు ఉ. మేక వూధవరావుగారి ఆస్తి ఈ పడ్డల మధ్య 200 చ.గ.ఎస్తీర్ణముగల స్థలము అందులో గల దాదా ఇల్లు మమ్మ హక్కులతో తే. 22.176వ విజయవాడ కృష్ణలంక కావురస్తులు కొట్టి ధర్మారావుగారి కుమారులు (1) క్రిష్ణారావు (2) సాయిబాబా (3) సుబ్బారావులవలన విజయవాడ సబ్‌కోర్టు స్థాలు ఒ.ఎస్. 27/73రు డిక్రీ బాకీకి లోబడి రు. 34,000 లు మా క్లయింటు విజయవాడ సూర్యారావు పేట కావురస్తులు అబ్దుల్ గఫూర్ సాహెబు గారి కుమార్తె అబ్దుల్ వహాబు విక్రయముపొంది రు. 1,000 లు అడ్వాన్సు చెల్లించి మా క్లయింటు అబ్దుల్ వహాబు డిక్రీ బాకీపాను మించిన క్రయధనము చెల్లించేశరతులలో క్రమమైన స్టాంపుపై ది21.3.76తారీఖులోపల క్రయదస్తావేజు వ్రాయించుకొనేశరతులలో విక్రయఎగ్రిమెంటువ్రాయించుకొనివున్నారు సదరు క్రయ ఆస్తిపై ఎట్టివిధమైన హక్కులు, బాకీలు, జప్తులుబోసీలు ఏమైనా వున్నట్లయితేగాని మా క్లయింట్కు విక్రయించే వారు ఇతరులకు ఎవరికి విధమైన బాకీలు వున్నగాని మా క్లయింట్కుగాని హామీగాని ఈ తేదీ లగాయితు ఒకనెల లోపల వ్రాత మూలముగా తెలియజేయని ఎడల అట్టివి ఎవరివల్ల ఏమైన దక్కితే వచ్చినచో మా క్లయింట్కుగాని క్రయ ఆస్తినిగానిచ్చైండు చేయవని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ఇట్లు,
వడ్యుడ్ హౌస్సేస్
అడ్వకేటు, విజయవాడ—2,

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం

ద్వారకా తిరుమల

(ఋగ్వేద, సామవేద పారాయణదారుల నిలయమైనది గురించి)

పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు తాలూకా, ద్వారకాతిరుమల గ్రామములో వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానములో వేదపారాయణము చేయుటకుగాను ఋగ్వేద, సామవేదములందు మంచి లేక క్రమాంత అర్హతల గల వారిని తాత్కాలికముగా నియమించుటకు ది. 14.2.1976లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఘనాంతము వారికి నూపరింటెండెంటు స్కేలు మీద, క్రమాంతము వారిని యు. డి. సి. స్కేలులోను నెలవారి జీతములు ఇతర అలవెన్సులు ప్రకారము ఇవ్వబడును. అభ్యర్థులు జనన తేదీలతో దరఖాస్తులు దాఖలు చేసుకొనవలయును.

డి యస్. శాస్త్రి,
అసిస్టెంట్ కమిషనరు,ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
ద్వారకాతిరుమల, 26—1—1976.

వేలం ప్రకటన

ఈ దిగువ తఫిలీలు గల బస్ మరియు లారీలు తే. 9.2.76వ తేదీ సోమవారం మధ్యాహ్నం గం. 4 లకు మా ఆఫీసు వద్ద వేలంలో అమ్మబడును. పాటలో పాల్గొనుటకు రు. 1000లు డిపాజిటు కట్టవలసి ఉన్నది.

APP7956మోడలు 68 పుల్‌పార్టర్లు బెంజి, 46 సీట్లు, రన్నింగ్‌కండిషను.
APV9630మోడలు 69రేకెట్టు రన్నింగ్ కండిషను
ADB1052మోడలు 68బెంజిలారీడిటో
APV5000మోడలు 64బెంజి లారీడిటో
APV4118మోడలు 64బెంజిలారీ డిటో
కండక్టు లారీ ఒకటి.

ఇట్లు, భాస్కర మోటారు ట్రేడింగ్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్,
తిలక్ స్ట్రీటు, కాకినాడ-1.
పోన్ నెం. 3299,&3499.

నోటీసు

మా క్లయింటుమన్న భీమవరం గ్రామ కావురస్తుడువున్న అయిన కారుమూరి మార్యనారాయణమూర్తిగారి కుమార్తె వాగేశ్వరరావు యిచ్చిన సంజాయిషైన ఇందుమూలముగా అందరికి తెలియజేయునది ఏమనగా భీమవరం గ్రామంలో మాక్లయింటుకున్న అయిన సోదరుడు సుబ్బారావుకున్న జాయింటుగా వుండివుంటున్నఇల్లు స్థలం మేనేజమెంటు విషయంలో కొన్ని కారణాంతరముల వల్ల 24—7—71 వ తేదిని ఉభయులున్ను కలసి వార్ల తల్లిగారైన శాంతారమ్మగారికి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ వ్రాయించి యిచ్చిరారు. కాని సదరు ఆస్తిని మా క్లయింటున్ను సదరు సుబ్బారావున్ను ఇతరులకు అమ్ముకోదలచినందున మా క్లయింటు సదరు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును రద్దు పర్చుటకొరకు సదరు శాంతారమ్మగారు లోగడనే అనగా సుమారు 2 నెలల క్రితం సదరు దస్తావేజును మా క్లయింటుకు యిచ్చివేసినారనిన్నీ సదరు జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజులోని షరతులను బట్టి సదరు శాంతారమ్మగారు సదరు ఆస్తివ

వాడవాడనా రిపబ్లిక్ దినోత్సవాలు

కరీంనగర్

కరీంనగర్ పోలీసు మైదానంలో జాతీయ పతాకాన్ని కలక్టరు ఆవిష్కరించారు. ఎస్. పి. సి, పోలీసులు, స్కౌట్సు, కబాట్సు ప్రదర్శించారు. మధ్యాహ్నం కలెక్టరు కార్యాలయం ఆవరణలో అన్నదానం జరిగింది. పిల్లల దొంతులో బట్టలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిపి విజేతలకు బహుమతులు పంచి ఇచ్చారు.

గజ్వేల్

గజ్వేల్‌లో ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాల భవనాలు మున్సుగు వాటి మీద జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. తాలూకా కార్యాలయం తాల్దార్ శ్రీ బి. రాములు, ప్రభుత్వ మిగులు భూములు పంచిపెట్టేందుకు అమతి వచ్చిందని చెప్పారు. ఆ విషయమై పని మరుకుగా జరుగుతున్నదన్నారు. భూకమతాల పరిమితి వల్ల మిగులు తేలే 2 వేల ఎకరాల భూమిని కూడా జూన్‌వరకు పంచుతారని చెప్పారు. జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ యం. రంగారెడ్డి 20 సూత్రాల పథకము, అత్యవసర పరిస్థితి గురించి మాట్లాడారు. ఈ పరిస్థితి ప్రజలకానికి తిండి, గుడ్డ, ఇల్లు లాంటి సౌకర్యాలు కలుగ చేయడానికి వీలు కల్పించిందని చెప్పారు రివిన్యూ సిబ్బంది రిక్రియేషన్ సెంటరుకు తహసీల్దార్ ఒక ట్రాన్సిస్టర్ బహూకరించారు అనుపత్రిలో రోగులకు పండ్లు పంచబడ్డాయి. ఆటల పోటీలో గెలిచిన వారికి తాసిల్ సభ్యుడు శ్రీ సైదయ్య బహుమతులు పంచారు.

జూలపేట

జూలపేటలో ఉదయం ప్రభాత భేరీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పూరేగింపు జరిగినవి ప్రధానోపాధ్యాయుడు గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయులు, సర్పంచి, గ్రామాధికారులు, విద్యార్థుల సమక్షంలో జాతీయ పతాకం ఎగుర వేశారు. సర్పంచి శ్రీ ఏ పాపిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో రిపబ్లిక్ దినోత్సవ ప్రాముఖ్యం గురించి శ్రీయుతులు బి మానయ్య బి. మాణిక్యయ పి ఏటల్‌రెడ్డి, కె. వి. రమణాచారి, ప్రసంగించారు. బాలుర ఆటల పోటీలు జరిగాయి.

గోవిందుపేట

అర్మూరు తాలూకా గోవిందు పేట గ్రామంలో శాస్త్రీ యువజన క్లబ్బు అధ్యక్షుడు శ్రీ కె. రమేష్ చంద్రారెడ్డి, పతాకా విష్కరణ జరిపారు. పోలీసు పటేల్ ఏం సుదర్శనరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది శ్రీ ఎం. వెంకట నరసయ్య ప్రసంగిస్తూ ప్రధాని పదేండ్ల పాలనలో జరిగిన హర్షవనములను కొనియాడారు. ఆటల పోటీలు జరిపి గెలిచిన వారికి శ్రీ రమేష్ చంద్రారెడ్డి బహుమతులు పంచి పెట్టారు.

వేనుకొండ

ఉదయం సెంట్రల్ పాఠశాల వారు ప్రభాత భేరీ జరిపారు. సమితి పాఠశాలల విద్యార్థులు 20 అంశాల కార్యక్రమం రాయబడిన అట్టలు పుచ్చుకు పూరేగారు. సెంట్రల్ పాఠశాల ఆవరణంలో సబ్‌కలక్టరు కుమారి సి. గాయత్రి పతాకావిష్కరణ గావించి, పిల్లల గౌరవ వందనం స్వీకరించారు వారి విన్యాసాలు తిలకించారు. ఈ సందర్భంగా పిల్లల నృత్య నాటిక ప్రదర్శించారు నేటి విద్యార్థులు క్రమశిక్షణతో మెలగడం మీద లేపటి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఆసు అన్నారు. సభకు సమితి అధ్యక్షుడు యం. ఆంజనేయరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. నారాయణరెడ్డి, కురుదే పద్మ నాభయ్య, బి. డి. వో. శ్రీ కొండయ్య ప్రసంగించారు. విద్యార్థి కార్యక్రమాలను పాఠశాల ఇన్‌స్పెక్టరు శ్రీఆర్. బలరెడ్డి నిర్వహించారు. సర్పంచి శ్రీ నాగయ్యకు బహుమతులు పంచారు.

విజయపురి

నాగార్జున సాగర్ ప్రెలాన్ కాలనీలో మహిళామండలి ఆధ్వర్యాన రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. ఉత్సవానికి శ్రీమతి కరుణ అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జి. వి. రమణ, సావిత్రి, గారలు 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ' గీత గానం చేశారు. మండలి అధ్యక్షులు శ్రీమతినఫిజాఖాన్ స్త్రీల హక్కులు, బాధ్యతలు గురించి ప్రసంగించారు. కార్యదర్శి శ్రీమతి కామేశ్వరి 20 అంశాల కార్యక్రమము, ప్రధాని పదేండ్ల పాలనలో జరిగిన ప్రగతి గురించి మాట్లాడారు. సుమిత్రా ప్రియ దర్శిని తులసి, రుక్మిణి, కాంతం, మున్నగు వారు లలిత శాస్త్రీయ సంగీతం చేశారు. బాలబాలికల వినోద ప్రదర్శనలు జరిగాయి. ఆటపాటలు వినోద ప్రదర్శనలో పాల్గొన్నవారి శ్రీమతి వి. సుశీలా కృష్ణారావుగారు బహుమతులు పంచారు. శ్రీమతి బి. శాంతకుమారి వందన సమర్పణ చేశారు.

చిత్తూరు

పట్టణ పోలీసు మైదానంలో జిల్లా కలక్టరు శ్రీ ఎం. ఎస్. రాజాజీ జాతీయ పతాకాన్ని ఎగర వేసి పోలీసు వందన సమర్పణ స్వీకరించారు. రాష్ట్రంలో 20 అంశాల కార్యక్రమం అమలును సమీక్షించారు. దేశంలో జరిగిన అభివృద్ధి ఆహారోత్పత్తి పెరుగుదల, ఆర్థిక నేరాలు చేసే వారిపై కటిన శిక్షల అమలు, ఎగుమతి, దిగుమతుల విధానాలు సరళం చేయడం గురించి శ్రీరాజాజీ ప్రసంగించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. రామస్వామిరెడ్డి కూడా మాట్లాడారు. అవినీతి తగ్గిందని, కార్మికులు సమ్మెలు చేయడం లేదని, ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు బాగా అమలు జరుగుతున్నాయన్నారు.

ములకలచెరువు

తంబళ్ల పల్లె పంచాయతీ ములకలచెరువు గ్రామంలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పశువుల అసుపత్రికి రు. 6 వేలు విలువగల భవనాన్ని శ్రీమతి ఎం. వి. లక్ష్మమ్మ దానం చేశారు. రు. 2. 47లక్షల ఖర్చుతో నిర్మించిన పెద్దయేరు ఆనకట్టుకు బి. డి. ఒ. శ్రీ కె. సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు. 30 మంది హరిజన పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంచిపెట్టారు. పదేండ్ల పాలనలో ప్రధాని సాధించిన ఘన విజయాలు, 20 సూత్రాల కార్యక్రమాన్ని బి. డి. ఒ. శ్రీ సుబ్బారావు, పంచాయితీవిస్తరణాధికారి శ్రీ టి. వెంకటు రత్నం వివరించారు.

దేవరకొండ

దేవర కొండలో రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరిగింది. వివిధ కార్యాలయాల మీద జాతీయ పతాకాలు ఎగుర వేశారు. కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం మీద పంచాయతీ సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ పల్లా పర్వత రెడ్డి పతాకం ఎగుర వేశారు. తాలూకా కార్యాలయం మీద తహసీల్దార్ శ్రీ బి. రంగారెడ్డి సమితి కార్యాలయం వద్ద బి. డి. ఒ. శ్రీ ఎం. ఎ. ఖాన్ పతాకావిష్కరణలు గావించారు. పాటశాలల విద్యార్థులకు మిఠాయి పంచి పెట్టారు. సిల్వర్ జూబిలీ క్లబ్బులో ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి తాలూకా మున్సిప్ మేజిస్ట్రేటు శ్రీ శ్రీనాథరావు బహుమతులు పంచి పెట్టారు.

నిర్మల్

పంచాయతీ సమితి లోను, గాంధిపార్కులోను ఆర్. డి. ఒ. శ్రీ ఆర్. గోవిందరావు పతాకావిష్కరణ జరిపారు. కార్యాలయాలన్నింటి మీద జాతీయ జండాలు ఎగుర వేశారు. శిరు మండే విద్యార్థులు పాటశాల గణ వేషంలో ఉదయం ప్రభాత భేరీ జరిపారు. సాయంకాల అధ్యాపకులు శ్రీ సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. విద్యార్థులు శారీరక వ్యాయామాలు ప్రదర్శించారు. పాటశాల ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. రాజన్న రిపబ్లిక్ దిన ప్రాశస్త్యం గురించి మాట్లాడారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ గోపాలరావు బహుమతులు అందజేశారు.

'నూదిలో దారం', 'బూరెల మూకుడు' నాటికలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటయినాయి.

ఆదిలాబాద్

ఆదిలాబాదులో కలక్టరు శ్రీ కె. సి. మిశ్రా జాతీయ పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమన రాజ్యాంగాన్ని గుర్తు చేసుకోడానికే రిపబ్లిక్ దినోత్సవం ఉద్దేశించ బడిందన్నారు. అన్ని రంగాలలోను జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి కార్య కలాపాల ఫలితాలు గురించి మాట్లాడారు. స్వాతంత్ర్య యోధులు శ్రీయుతులు వామనరావు, విసిరాగ్రే, పుచ్చ కుటుంబరావులకు తామ్రపత్రాలు పంచి పెట్టారు. అడవులలో జరిగే దొంగతనాలను ప్రాణాలకు తెక్కచేయకుండా నివారించేందుకు అటవీ శాఖాధికారులకు అవార్డులు బహూకరించారు. ఆటల పోటీలలో నెగ్గిన వారికి బహుమతులు బాలలకు మిఠాయిలు పంచారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచి పెట్టారు. ప్రారంభంలో పోలీసు మైదానంలో కలక్టరు పోలీసు కవాతు దర్శించి, వందనం స్వీకరించారు. సాయంత్రం బహిరంగ సభ, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటైనాయి.

సత్తుపల్లి

సత్తుపల్లి తాలూకా కేంద్రంలో రిపబ్లిక్ ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర సంస్థల మీద జాతీయ పతాకాలు ఎగుర వేయటం జరిగింది. స్థానిక జూనియర్ కళాశాలలో ఆటల పోటీలు జరిగాయి. ప్రిన్సిపాలు శ్రీ జి. వి. శ్రీరామమూర్తి అధ్యక్షతన బహిరంగ సభ కళాశాల ఆవరణలో జరిగింది. తాలూకా పౌర సంబంధాధికారి శ్రీ వల్లూరి రామారావు విద్యా వారోత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. క్రమశిక్షణావశ్యకత గురించి విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు పంచి పెట్టారు.



గుత్తి సమితి అధ్యక్షుడు శ్రీ కోనా తిమ్మారెడ్డికి ఉపాధ్యక్షుడు శ్రీ కె. బాలచెన్నారెడ్డికి, ఉపాధ్యాయులు పిల్లలకు ఇచ్చిన దృశ్యం. మాట్లాడుతున్నవారు శ్రీ తిమ్మారెడ్డి, ఎడమవైపున వున్నవారు ఉపాధ్యక్షుడు.

బుక్కపట్నం

పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ శ్రీ జి. వి. సత్యనారాయణ గారి ఆధ్వర్యాన రిపబ్లిక్ ఉత్సవం అతి వైభవంగా జరిగింది. ఉన్నత పాటశాల, ప్రాథమికోన్నత పాటశాల విద్యార్థులు జాతీయ నాయకుల ఫోటోలతో వూరేగుతూ వచ్చారు. జాతీయ అవార్డు పొందిన ప్రాథమిక పాటశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. వోబులేసు సభకు అధ్యక్షత వహించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. శ్రీ జి. వి. సత్యనారాయణ గారు రిపబ్లిక్ ఉత్సవ ప్రాముఖ్యం, అత్యవసర పరిస్థితి, 20 అంశాల కార్యక్రమం మొదలగు వాటిని గురించి ప్రసంగించారు. పిల్లలకు మిఠాయి పంచారు. పెద్దలకు టీపీటి నిండు జరిగింది.

చౌడేపల్లి

చౌడేపల్లి జిల్లా పరిషదున్నత పాటశాల, విద్యార్థులు జాతీయ పతాకాలతో పుర వీధులలో వూరేగారు. సమితి అధ్యక్షులు శ్రీ ఇ. సి. గంగిరెడ్డి పతాకావిష్కరణ జరిపి, సభకు అధ్యక్షత వహించారు. పాటశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. పీరభద్రయ్య గారు అతిథులకు స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ శ్రీ కె. వి. పతి, శ్రీ పి. కేశవులు, శ్రీ ఎ. ఎస్. బాబు, ఉపన్యసించారు. రిపబ్లిక్ దిన ప్రాముఖ్యాన్ని గురించి శ్రీ రఘునాథరావు పద్యాలు పాడారు. కుమారి అంజలి, సుశీల, లలిత పాటలు పాడారు. విద్యార్థులకు మిఠాయి పంచారు.

పారిశ్రామిక యాజమాన్య విస్తరణ ఆవశ్యకత

హైదరాబాదు, ఫిబ్రవరి 2 : పారిశ్రామిక యాజమాన్యం మరింత విస్తృతం గావించి స్వయం ఉపాధికల్పన పథకాలు త్వరగా వ్యాప్తి చెందాలని పరిశ్రమలు — పౌరసరఫరాల శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. శర్మ చెప్పారు.

యువ పారిశ్రామికవేత్తల జాతీయ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ శాఖను ప్రారంభం చేస్తూ శ్రీ శర్మ దేశంలో వివిధ ప్రాంతాలలో యువజనులను సమీకరించి ప్రోత్సహించడంలో ఈ సమాఖ్య విజయం సాధించిందన్నారు. ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల సమిష్టి కృషి మూలంగా స్వయం సహాయం, స్వావలంబన కార్యక్రమం రూపొందించి అమలు చేయవచ్చునన్నారు. యాజమాన్య ప్రతినిధి సంఘాల వారు అధిక వడ్డీ రేట్లు, తదితర సమస్యలు వివరిస్తూ మహజర్లు సమర్పించారని తెలిపారు. వారి ఇబ్బందులు సానుభూతితో పరిశీలిస్తామని హామీనిచ్చారు.

సమాఖ్య కార్యదర్శి పరదరి అగర్వాల్ ఈ సమాఖ్యను గురించి ఎవరూ పొరపడరాదని కోరారు. యాజమాన్య విస్తరణకు ఉద్యమం సాగించడమే దీని లక్ష్యమన్నారు.

తెలుగు కవితలో రుబాయి, గజల్: దాశరథి ప్రయోగం

హైదరాబాద్, : "తెలుగు సాహిత్యంలోకి రుబాయి, గజల్ ప్రక్రియలను ప్రవేశ పెట్టడానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. ఇప్పటికి కొన్ని వందల రూబాయీలను, 'గజల్' లను ఫారసీ ఉర్దూల నుండి అనువదించాను. నా యీ ప్రయత్నం ఎంతవరకు సఫలీకృత మవుతుందో ముందు ముందు పాటకులే నిర్ణయించాలి" అని ఇటీవల స్థానిక శ్రీకృష్ణ దేవరాయాంధ్రభాషా నిలయంలో స్వీయ కవితాగానం చేసిన సందర్భంలో మాట్లాడుతూ కళాప్రపూర్ణ శ్రీ దాశరథి అన్నారు.

మన కవిసమ్మేళనాలు ఉర్దూ ముషాయిరాల వలె శ్రోతలను రంజింపజేస్తూ వారిని ఆందులో భాగస్వాములు చేసే విధంగా ఉండవనీ, ఎవరి పద్యాలు వారు చదువుతుంటే ఆవులింతలు తీస్తూ వెళ్ళిపోయేవారుండే పద్ధతిలో కవిసమ్మేళనాలు జరగడం వలన కవులు ఈ పద్ధతిలో మార్పులు తీసుకొనవలసి వస్తుందని ఇటీవల ఒక మిత్రుడు తమకుచేసిన సూచనను ప్రస్తావిస్తూ, పండిత జనానికి కొన్ని కవితలూ, బాగా లోతుగా తరచిచూస్తే తప్ప నిష్టిష్టమైన అర్థం తెలియకుండా కొన్ని కవితలు, మరికొన్ని అప్పటికప్పుడు శ్రోతల్ని అలరింపజేసేవిగానూ ఉంటాయని ఇటువంటి బహిరంగ సమావేశంలో పఠించే టప్పుడు కవితలు గిలిగింతలు పెడుతూ శ్రోతలను రంజింపజేసేవిగా ఉంటే బాగుంటుందని ఆయన అన్నారు. ఒక్కొక్క భాషకు ఒక్కొక్క సంప్రదాయం ఉంటుంది. ఆ సంప్రదాయాలు ననుసరించే కవి, శ్రోతలు తాదాత్మ్యత పొందడం జరుగుతుంది. అదే ఉర్దూ, మరో భాష కవిసమ్మేళనాల కుండే తేడా అని కూడా శ్రీ దాశరథి అన్నారు.

ఆతర్వాత ఆయన రుబాయీలను, కొన్ని పద్యాలను, ఒకటి రెండు గజల్‌లను వినిపించారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర పౌర సంబంధాల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. గోపాలశాస్త్రి దాశరథి సవ్యసాచి అనీ, ఈ మహాకవి అనుభవాలు వూరికే పోరాదనీ ఆయన భావి తరాలవారికోసం తన 'ఆత్మ కథ' వ్రాయడం అవసరమనీ అన్నారు.

రాష్ట్ర పశుగణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం కార్యదర్శి శ్రీ ఎమ్. ఎల్. నరసింహారావు దాశరథిని గోపాలశాస్త్రిని, శ్రీ వెంకట్రామారెడ్డి ని సభకు పరిచయం చేశారు. కాళోజీ, దాశరథివంటివారు తెలంగాణాలో నిజాం వ్యతిరేక పోరాటంలో తమ కవితలతో ప్రజల్ని ప్రభావితుల్ని చేశారని అన్నారు. శ్రీ నరసింహారావు వందన సమర్పణతో సభ ముగిసింది.

కర్నూలు హోమియోపతి సంఘం నూతన కార్యవర్గం

కర్నూలు, ఫిబ్రవరి 1 : స్థానికహోమియోపతి సంఘం, నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. అధ్యక్షుడు : శ్రీ ఎస్. సి. పార్థ సారథి, ఉపాధ్యక్షుడు, శ్రీ నివర్తి శ్రీరాములు, కార్యదర్శి : శ్రీషేక్ హుస్సేన్ సాహెబ్, సంయుక్త కార్యదర్శి డా: నజీర్ అహ్మద్ సాహెబ్, కోశాధికారి : శ్రీ యల్. శేషగిరి రావు, సభ్యులు డా: శ్రీ ఎస్. జనార్దన రెడ్డి, శ్రీ యస్. రఘునాథరావు.

వేలం నోటీసు

స్క్రాప్ స్టీల్ రైల్సు, పెర్రస్, నాన్ ఫెర్రస్ స్క్రాప్, భారీ కంటైనర్లు, పనికిరాని లోడింగ్ స్టాకు, యితర అనేక రకముల పనికిరాని సామగ్రి ఇఎన్‌డి/ఎంఎన్‌డి(డబ్ల్యు) గోల్డన్‌రాక్‌నందు 11-2-76 ఉ. 9 గం.లకు జిఎన్‌డి / ఎంఎన్‌డి అశోకపురం, మైసూరు నందు, 18-2-76 ఉ. 9 గం. జిఎన్‌డి/బెంగుళూరు, ద. రైల్వేనందు, 25-2-76 ఉ. 9 గం.లకు చంద్రాయణిత్తో, మద్రాసు-1 (పోస్ట్ 21276)వారు వేలం చేయుదురు.

కావలెను

ఎస్. కె. వి. ఆర్. గర్లు హైస్కూలు పెనుగొండ, ప. గో. జిల్లాయందు సెకండ్ స్టడీస్ బి. ఇడిగా పనిచేయుచున్నట్టి అర్హత గల స్త్రీ అభ్యర్థుల నుండి 8-2-76 తేదీలోగాలంచేటట్లు శుభ్రకింది చిరునామాకు దరఖాస్తులు పంపవలెను.

పెనుగొండ 30-1-76 | (సం) కోట్ల వెంకట్రామయ్య కరస్పాండెంటు

సిద్ధాపురం గ్రామపంచాయతీ-టెండరు నోటీసు

భీమవరం తాలూకా సిద్ధాపురం గ్రామ పంచాయతీకి చెందిన యీ దిగువ నుదహరించిన పనులు చేయుటకు సీల్డు టెండర్లు తి 10-2-1976 మంగళవారము సాయంత్రము 3-00 గంటల వరకు గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద టీసుకొనబడి అదే రోజు సాయంత్రం గం. 3-30 ని. లకు హాజరయిన టెండరుదారుల సమక్షమున టెండరులు తెరువబడును. షరతులు ఇతర వివరములు ఆఫీసు పనివేయు వేళలందు తెలుసుకొనవచ్చును. డిపాజిట్టు చెల్లించని టెండరులు అంగీకరించబడవు.

వ.నెం	పని పేరు	యెస్టిమేటు	చెల్లించవలసిన డిపాజిట్టు
		రు.	రు.
1)	కొత్తపేటలో చింతాడవారి వీధికి రబ్బీషు రోడ్డు వేయుట.	3,300	165
2)	పందమిల్లిపాడులో కలవలసూరయ్య ఇంటి నుండి వంగా రత్నాలు యింటి వరకు రబ్బీషు వేయుట.	5,000	250
3)	సిద్ధాపురంలో ఉప్పర్ల వంతెన నుండి పేరిపర్ల తిరుపతిరాజు గారి ఇంటి వరకు మట్టి రోడ్డు రిపేరు చేయుట.	4,000	200
4)	సిద్ధాపురంలో ఉప్పర్ల వంతెన నుండి కురుపాక మిల్లు వరకు మట్టి రోడ్డు వేయుట.	5,000	250
5)	సిద్ధాపురంలో బి హెచ్. హనుమంతరాజు గారి ఇంటి నుండి నెలబాలుడు ఇంటి వరకు రబ్బీషు రోడ్డు వేయుట.	5,000	250
6)	చినమిల్లిపాడులో పడ్డిగూడెం రామాలయం నుండి పారిజనపేట వరకు రబ్బీషు రోడ్డు వేయుట.	5,000	250
7)	కొత్తపేటలో గెడ్డ వలసలవారు వీధికి రబ్బీషు రోడ్డు వేయుట.	3,000	150

సిద్ధాపురం, 28-1-76 } (సం) జి. సిహెచ్. సాంబయ్య, స్పెషల్ ఆఫీసరు.

శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవస్థానము ద్వారకా తిరుమల - టెండరు నోటీసు

పశ్చిమ గోదావరి జిల్లా, ద్వారకా తిరుమలలో వేంచేసి యున్న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానము తాలూకు ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు అనుభవజ్ఞులైన రిజిస్టర్డు పి.డబ్ల్యు.డి. అండ్ ఆర్ అండ్ బి కంట్రాక్టర్లు వద్ద నుండి సీలు గనిన టెండర్లు డూప్లికేటులో తేది 16-2-76 (సోమవారము) సాయంత్రము 4 గంటల వరకు లోగా దేవస్థానము ఆఫీసులో దాఖలు చేయవలయును. టెండరు ఫారములు 2-2-76 తేది నుండి 15-2-76 సాయంత్రము 3 గంటల వరకు ఆఫీసు పనివేయు సమయములలో పొందవచ్చును. టెండరుదారు ఆయా పనులకు నిర్ణయించిన టెండరు మొత్తంలో డిపాజిట్లు దేవస్థానము ఆఫీసులో చెల్లించి సదరు రసీదులు గాని లేక ద్వారకా తిరుమలలోని అర్బన్ బ్యాంకు మీద డ్రాఫ్టు గాని టెండరుకు జతపరచవలయును. టెండర్లు 16-2-76 తేదీ సాయంత్రము 4-30 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే గాని, వారి ఆధీనులు పొందిన వారిచే గాని, హాజరు అయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును టెండరు డాక్యుమెంట్లు ఖరీదు వాపసు యివ్వబడదు. మిగతా షరతులు దేవస్థానము ఆఫీసు పని చేయు సమయములలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని పేరు	పనిఖరీదు మొత్తము	ధరావత్తు సొమ్ము	టెండరు డాక్యుమెంట్ ఖరీదు	పనిపూర్తి చేయు కాలము
		రు.	రు.	రు	
1.	వెల్డుమెష్‌తో తయారుచేసిన చక్రములు వాకిళ్లు డిపా రాధన మండపమునకు పెట్టుట.	2586	130	5	ఒక నెల
2.	దేవస్థానము సత్రము ప్రవారీ గోడ రిపేరు చేయుట.	868	41	5	ఒక నెల
3.	దేవస్థాన సత్రములోని స్త్రీల మరుగు దొడ్లనుఅభివృద్ధిచేయుట.	805	40	5	ఒక నెల
4.	దేవస్థాన సత్రములోనిపురుషుల మరుగు దొడ్లను అభివృద్ధిచేయుట	808	40	5	ఒక నెల
5.	ముఖ మండపమునకు రంగులు వేయుట.	1170	56	5	ఒక నెల

ద్వారకాతిరుమల 26-1-76. } (సం) డి. యస్. శాస్త్రి, అసిస్టెంటు కమీషనరు & ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

శ్రీశైల మహాక్షేత్ర పాలకవర్గ సమావేశము: శివరాత్రిసందర్భమునయాత్రికులకుసౌకర్యాలు

మార్కాపురం, ఫిబ్రవరి 1 : శ్రీశైల మహాక్షేత్ర పాలక వర్గ సమావేశములు గత నెల 24, 25 తేదీలలో అధ్యక్షులు శ్రీ కె. వి. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగినవి. అందు శ్రీ శిఖరేశ్వరము వరకు విద్యుత్ సరఫరా చేయుటకు విద్యుత్ బోర్డువారు కోరిన ప్రకారం సాలీనా రు. 4, 600 లు వచ్చే సంవత్సరములు చెల్లించుటకు తీర్మానించారు.

గుంటూరు బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రమునకు డా. కె. వి. కృష్ణమూర్తి కోరిన మేరకు సత్ర నిర్మాణమునకు స్థలమును కేటాయించారు. దేవస్థానంలో నీటి సరఫరా విభాగంలో పనిచేయుచున్న పనివారిని దేవస్థాన సిబ్బందిగా పరిగణించి ఇతర సిబ్బందికి కలుగ జేసే సౌకర్యములు వర్తింప జేయుటకు నిర్ణయించారు.

1975వ సంవత్సరం డిశంబరు నెలలో ఆదాయ వ్యయముల పరిశీలించి ఆమోదించారు.

జనరల్	జమ రు.	3,63,315.08,	
	ఖర్చు రు.	3,52,531.12,	
ట్రాన్స్ పోర్టు	జమ రు.	4,40,644.83,	
	ఖర్చు రు.	4,02,842.01.	

పాలకవర్గ సభ్యులు, అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారితో రాబోవు జరుగవలసిన ఏర్పాట్లను చర్చించి నిర్ణయాలు తీసుకొన్నారు.

మహాశివరాత్రినాడు భక్తులు తెచ్చే అభిషేకతీర్థము పైపులద్వారా మల్లికార్జున లింగముపై సదేవిధంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

మన్నెవారి పల్లి అగ్నిప్రమాదం

మార్కాపురం, ఫిబ్రవరి 1 : యిచ్చటికి మూడు మైళ్ళ దూరమున నున్న మన్నెవారిపల్లిలో ఒక ఇంటికి అగ్నిప్రమాదం సంభవించి, 8 పశువుల కొట్టములు, 14 పేదరైతుల పూరి కొట్టములు, వ్యవసాయ పనిముట్లు, అప్పుడప్పుడే ఇండ్లకు చేరుకున్న ధాన్యము, ఒక పాడి పశువు బూడిద పాలయినవి. నష్టము సుమారు 30,500ల అయినట్లు అంచనా. స్థానిక మండల వికాస అధికారి శ్రీ ఎల్. మస్తాన్‌రావు వైద్యునితో వెళ్లి గాయపడిన మనిషికి ప్రథమ చికిత్స చేయించారు. ఆర్. సి. ఎం. చర్చి వారి సౌజన్యంతో యిచ్చిన రాగులను సి. ఎస్. ఎం. ఆహారాన్ని పంచారు.

రామాపురంలో దారుణ హత్య

(స్వకీయ విలేఖరి)

వెంకటగిరి, ఫిబ్రవరి 1 : వెంకటగిరి తాలూకా రామాపురం గ్రామ పొలిమేరలో చల్లా గున్నయ్య— వయస్సు 55— అనే వ్యక్తి పెద్ద రాయితో తలమీద కొట్టబడి హత్యకావింపబడ్డాడు. 24 వ తేదీ మధ్యాహ్నం ఈ హత్య జరిగినట్లు తెలుస్తున్నది. అతని తమ్ముడు చల్లా వీరాస్వామి చేసిన ఫిర్యాదుపై గూడూరు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. సంజీవరాయుడు, వెంకటగిరి ఇన్‌చార్జి సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ. గంగారామసింగ్, బాలాయపల్లె సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ జనాబ్ జరాన్ వుద్దీన్ హత్యాస్థలమును సందర్శించి, మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తమై 25వ తేదీన వెంకటగిరి ప్రభుత్వ వైద్యశాలకు పంపారు. దర్యాప్తు కొనసాగుతున్నది.

ఈ హత్య సందర్భంగా అన.మానంపై అదే గ్రామానికి చెందిన చిన్నయ్య అనే వ్యక్తిని పోలీసులు పట్టుకొన్నారు.

పిల్లలకిచ్చే శిక్షణనుబట్టే దేశ భవిష్యత్తు: రాష్ట్రపతి

కలకత్తా, ఫిబ్రవరి 2 : బాల్యంలో పిల్లలకు సరైన శిక్షణ ఇవ్వడంలో తల్లులు, ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించే పక్షంలో దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

కలకత్తా తూర్పు ప్రాంతంలో నిర్మింపబడిన ఒక బ్రహ్మాండమైన పిల్లల పార్కును స్వర్గీయ డాక్టర్ బి. సి. రాయ్‌కి అంకితం ఇస్తూ—పిల్లలు భావి పౌరులని, వారి విద్యాభ్యాసం, పెంపకం పట్ల మనం గట్టి శ్రద్ధ తీసుకుంటే మన దేశం ఉజ్వలమైన భవిష్యత్తును కలిగి ఉండటానికి మనం పునాదులు వేసిన వాళ్లం అవుతామని ఆయన చెప్పారు.

పిల్లల మనస్సులు నిర్మలంగా, ఎటువంటి కక్షలు—కావేషాలు లేకుండా ఉంటాయని, పెద్దలలో ఉండే కక్షలు—కావేషాలే ఈనాటి ప్రపంచంలో ఎంతో అశాంతి, ఉద్రిక్తత ఉండటానికి కారణమని రాష్ట్రపతి తెల్పారు. పిల్లలను బాధ్యత కల పౌరులుగా సహజంగా పెరిగి పెద్దవారు కావడానికి దోహదం ఇవ్వాలని, అది ఎంతో అవసరమని ఆయన చెప్పారు.

21 ఎకరాల స్థలంలో నెలకొల్పబడిన ఈ 'బిధాన్ శిశు ఉద్యాన్'లో శ్రీ అహ్మద్ చలువరాతితో తయారు చేయబడిన డాక్టర్ బి. సి. రాయ్ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. డాక్టర్ బి. సి. రాయ్ స్మారక సంఘం ఈ ఉద్యానవనాన్ని ఏర్పాటు చేసింది.

డాక్టర్ రాయ్‌కి పిల్లల పట్ల, వారి సంక్షేమం పట్ల ఎంతో ఆసక్తి ఉండేదని రాష్ట్రపతి తెల్పారు. కలకత్తాను అత్యంత సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని ఆయన అనుకునేవారని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పౌరులు సాయపడితే తప్ప ప్రభుత్వం తనంతటదాను ఈ కార్యాన్ని నిర్వర్తించలేదని ఆయన చెప్పారు.

77 దేశ

గంటల పంచాంగం

శ్రీరాక్షస నం. మాఘ శుద్ధ తదియ
1976 ఫిబ్రవరి 3 మంగళవారం
శుద్ధ తదియ సా. 4—11, పూర్వాభాద్ర తె. 6—28, వర్జ్యం ప. 10—56 ం 12—42 కు.
1976 ఫిబ్రవరి 4 బుధవారం
శుద్ధ చవితి సా. 6—32, ఉత్తరాభాద్ర (పూర్తి) వర్జ్యం సా. 5—15 ం 7—3 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొవరించిన
వరవర యృషియము తన మనంబునకగు దా
పొరులు నవి పేయకునికి
వరాయణము పరమ ధర్మ పథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీరాక్షస నం. మాఘ శుద్ధ తదియ
మంగళవారం

శ్రీ కరుణానిధి నిష్క్రమణ

ఆధునిక భారతీయ సాంస్కృతిక, రాజకీయ చైతన్యాన్ని ద్రావిడ మున్నేటకజగమ్‌తో ఏవిధంగా సమన్వయపరచాలన్న ప్రశ్న ఎందరిలోనో తరుచు ఉదయిస్తూనే ఉండి ఉండాలి తమిళనాడులో కనుపించిన కొన్ని సాంఘిక దురాచారాలు దేశంలో ఇంకెక్కడా లేవనటానికి వీలు లేదు కాని ఇక్కడే ఒక రకమయిన "జాతి—ఉద్యమం" పెంపొందినమాట నిజం. జస్టిస్ పార్టీ ఏర్పడటానికి ఏ పరిణామాలు కారణాలయినాయో అవే ముందు ద్రావిడకజగమ్, ఆ తరువాత ద్రావిడమున్నేటకజగమ్‌ల అభివృద్ధికి తోడ్పడినట్లు కొందరు నమ్ముతున్నారు. సాంఘిక, రాజకీయ శాస్త్రజ్ఞులు కొందరు నేటి ద్రావిడసిద్ధాంతాలని బలపరిచే రాజకీయవక్తలు జస్టిస్ పార్టీ వారసులని అంటూ ఉంటారు. భారతీయ సమాజంలో చాలాకాలంగా కనిపిస్తూవచ్చిన చెడులని తొలగించాలని ఎందరో సంస్కర్తలు ప్రయత్నిస్తూనేవచ్చారు. ఆధునికకాలంలో ఒక పశ్చిమ యూరోపు దేశం పరిపాలనకింద వచ్చిన నంత మార్పు మాత్రం అంతకిముందు రాలేకపోయింది. నేటి తమిళనాడు దేశంలో ఎన్నోవిధాలుగా అగ్రస్థానాన్ని ఆక్రమిస్తున్నదంటే దానికి తగిన పునాదులు బ్రిటిషువారి ఆదరణపొందిన జస్టిస్‌పార్టీ ద్వారానే పడ్డాయని చరిత్రకారులు, ఇతర మేధావులు అంటూ ఉంటారు. స్వాతంత్ర్యం తరువాత కాంగ్రెసు పరిపాలనకింద, ఆ తరువాత డి. ఎమ్. కె. పరిపాలనకింద మదరాసు ఇంత అభివృద్ధి సాధించగలిగినదంటే పయిన చెప్పిన పునాదులే అధికంగా తోడ్పడ్డాయని వీరి అభిప్రాయం. ఒక జాతిపట్ల ద్వేషం, అపసరణవాదాలు ద్రావిడాభిమానాలు కల రాజకీయవాదుల ముఖ్యసిద్ధాంతాలు. కాంగ్రెసుపార్టీవంటి జాతీయ పక్షంవారికి ఇవి బాధ కలిగించేట్లుగా ఉండటంలో ఆశ్చర్యం లేదు. కాంగ్రెసుని ఎన్నికలలో ఓడించాలని ప్రయత్నంచేసిన ఇతర రాజకీయ పక్షాలవారు మాత్రం అప్పటి ద్రావిడమున్నేటకజగమ్‌ని ఎన్నో విధాలుగా సమర్థించారు. యుద్ధం సమయంలో బ్రిటన్‌పక్షం వహించిన వారు కొందరు డి.ఎమ్.కె.ని నియోఫాసిస్టుపార్టీగా వర్ణించారు కాని త్వరలోనే వారి ఉపాయాలు మారటంతో డి.ఎమ్.కె.లో వామపక్షస్వభావం ఇమిడి ఉందని నచ్చచెప్పుకున్నారు. కాంగ్రెస్ చీలిక తరువాత ఆ పార్టీలోని ఒకపక్షం రెండవపక్షంతో పోటీపడి శ్రీకరుణానిధి సహాయం పొందటానికి వెనుకాడలేదు. సుప్రసిద్ధ సినిమా నటుడు శ్రీ రామచంద్రన్ డి.ఎమ్. కె. నుంచి విడిపోయి అన్నా ద్రావిడ మున్నేటకజగమ్ అనే పార్టీని స్థాపించుకున్నారు. ఇది జరిగినప్పటి నుంచి శ్రీ కరుణానిధి పార్టీమీద అవినీతి ఆరోపణలు బాగా అధికం అవుతూ వచ్చాయనవచ్చు. డి.ఎమ్. కె. సిద్ధాంతాల ప్రకారం కూడా బలహీనవర్గాలకోసం ప్రత్యేకంగా కృషి జరగాలి. ఇటీవల శ్రీ కరుణానిధి తమ ముఖ్యమంత్రిత్వం కింద తమిళనాడులో బలహీనవర్గాలకోసం తాము చేస్తూవచ్చిన కృషికి మంచి ప్రచారం చేసుకున్నారు. దీని ప్రభావం ఏమిటో నేటి పరిస్థితులలో తెలుసుకొనటం కష్టం. కాని కేంద్ర ప్రభుత్వంవారు గవర్నరు సూచనలని దృష్టిలో ఉంచుకుని డి. ఎమ్. కె. ప్రభుత్వాన్ని తొలగించారు.

కీ. శే. కామరాజు నాయకత్వం కిందకూడా తమిళనాడులోకాంగ్రెసు స్థానిక పరిస్థితులని విస్మరించలేక పోయినదని రాజకీయ వ్యాఖ్యాతలు అంటారు. రాబోయేకాలంలో ఈ రాష్ట్రంలో ఎటువంటి రాజకీయ, సాంస్కృతిక పరిణామాలు వస్తాయో ఊహించటం కష్టం అనిపిస్తుంది.

అర్చక భూములు శాశ్వత పరిష్కారము

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో నున్న 17 వేల గ్రామములు, 200 పట్టణములలో వివిధ హిందూ (పుత) దేవాలయములలో సుమారు 8 లక్షల కుటుంబములవారు, అర్చక వృత్తి నందుకలరు. అర్చక కుటుంబీకులలో అధిక భాగము, అనగా దమారమి 95శాతము కడు బీదవారును, అర్థికముగా బాధా వెనుకబడియున్నవర్గమునకు చెందిన వారై యున్నారు.

అర్చకులు దేవాలయ వ్యవస్థతో అత్యంత సన్నిహిత సంబంధము పంచుకొనుచు వళ్ళనుగా కలిగియుండి, దేవాలయములలో అర్చకత్వమును పవిత్ర సేవా వ్యాసంగమును భాధ్యతతో నిర్వహించినందులకు ప్రతిఫలముగా వర్షీసు ఈనాము భూముల కుండి లభించెడి ఆదాయమును స్వేచ్ఛగా అనుభవించుట ద్వారా తమ కుటుంబములను పోషించుకొనుచూ అనాదిగా జీవయాత్ర చేయుచున్నారు.

అట్టి వాస్తవ పరిస్థితులలో ఈ భూములను విక్రయించిన పక్షమున, అర్చక సంతతివారందరు నిరాశ్రయులై పోవుట యేగాక, వారు మ్లానమ్మడిగా ఆకలిబాధతో అలమటించవలసి వచ్చుట సంభవించును.

దేవాలయ భూములపై యాజమాన్య హక్కు దేవుని పేరయున్నప్పటికిని ఈ భూములవలన యదార్థముగా లాభము పొందువారు అర్చకులే యని గుర్తెరుంగవలయును. అనాది నుండియూ అర్చకులు దేవాలయ వ్యవస్థతో అవిచ్ఛిన్నమైన అనుబంధము కలిగియుండుటకు ప్రజల మూలకారణ మేమనగా, దేవాలయములకు భూములను దానమొసంగిన దాతలు దేవాలయ వ్యవస్థ యొక్క పవిత్రతను, తాపొదుటకై, నిత్య ధూప దీప నైవేద్యారాధనాది కైంకర్యములు అనునిత్యము భగవంతునికి లభించుటకై దూరదృష్టితో భూరివిరాళము నొసంగుటయే!

ఈనాము చట్ట ప్రకారము దేవాలయ వ్యవస్థతో సంబంధము కలిగిన స్వస్థి వాచకులు, భజంత్రీలు, దేవదాసీలు మున్నగు సర్వీసుదారులకు సొంతపట్టా భూములను ఇచ్చుటవేత, వారు ఆ భూములను విక్రయించుటయేగాక దేవాలయములలో తాము నిర్వహించవలసిన విధులకు కూడా స్వస్తి చెప్పగా అర్చక వృత్తియందున్న వారు మాత్రము నాటినుండియు నేటివరకూ దేవుని సమ్ముకొని, లోక కళ్యాణార్థము భగవంతుని సేవించుచూ దేవాలయములలో "భూప దీపనైవేద్యారాధనాది" కార్యక్రమము నకు భంగము వాటిల్లకుండా తమ విధుక్తి భర్మమును శ్రద్ధతో నిర్వహించుచూ, కర్తవ్య పరాయణులై యుండుట లోక విదితమైన సత్యమే కదా!

దేవాలయములకు భూరి విరాళముల నొసంగు విధానమునకు, పవిత్ర ఆగమ శాస్త్రములు మూలములై వున్నవి.

అర్చకులకు వారి భాగస్వామ్య మందున్న సర్వీసు ఈనాము భూములపై సొంత పట్టా హక్కులు లభించవలెయు ప్రతిపాదనమును సాను భూతితో రాష్ట్ర ప్రభుత్వమువారు పరిశీలించెదరని అర్చక లోకము ఆశించుచున్నది. ఈ సందర్భములో కర్నాటక రాష్ట్ర ప్రభుత్వమువారు, ఆ రాష్ట్రములోని అర్చకులకు తానన పూర్వకముగా ఈనాము భూములపై శాశ్వత సొంత పట్టాల పూర్తి ఆక్రమణ హక్కులతో మంజూరు చేసిన పక్ష సాంప్రదాయమును, మన రాష్ట్ర ప్రభుత్వమువారు పరిగణించి త్వరలో ఒక అనుకూల నిర్ణయము తీసికొనెదరని, ఈ రాష్ట్రములోని 8 లక్షల అర్చక కుటుంబములవారు ప్రగాఢము విశ్వసించుచున్నారు.

దేవి రామకృష్ణమాచార్యులు

సంక్రాంతి అనుబంధం

అయ్యా! ఎక్కువ పేజీలతో వెలువడిన ఆంధ్రపత్రిక సంక్రాంతి అనుబంధంలోని శీర్షికలు నాకు నచ్చాయి.
ఎస్. కల్యాణయ్య, 3—4—95, ఎడ్ల బజారు, సదాశివపేట, సంగారెడ్డి తాలూకా, మె. జి. 502291.

పరీక్ష సెంటర్ కావాలి

అయ్యా! మా హైస్కూలులో ఈ ఏడాది సదవ తరగతి బాల బాలికలు వందమంది వున్నారు. ఇతర స్కూళ్లకు సొంత పరీక్షలు వ్రాయాలంటే తగిన సౌకర్యాలు అభ్యసగుటలేదు. లోగడ విద్యాశాఖ వారికి విజ్ఞప్తి చేసియున్నాము. దయయుంచి మా హైస్కూలుకు పబ్లిక్ పరీక్ష సెంటర్ ఇవ్వగలరని విద్యామంత్రిగారికి, విద్యాశాఖ వారికి నువి చేస్తున్నాను.
యం. ఎస్. ప్రసాద్, మోదుకూరు, గుంటూరు జిల్లా.

మిర్యాలగూడెం

అయ్యా! మాది మిర్యాలగూడెం. మిర్యాలగూడెంకు, నాగార్జున సాగర్ కాలువ వచ్చిన తరువాత ఎంతో అభివృద్ధి జరిగినది. కాని, ఏమి లాభం? ఇక్కడి రోడ్లు, సరిగ్గాలేక, దుమ్ములో కప్పబడి యున్నవి. సాయంత్రం వేళ చూచినట్లయితే, సీతాకాలం ఉదయం పొగ మంచువలె పట్టణమంతయు దుమ్ముచే కప్పబడియుండును. ఇక్కడ 30,000 జనాభా యున్నది కాని, ఇంకా మున్సిపాలిటీ లేకపోవుట ఆశ్చర్యకరమైన విషయం.
సి. దయాకర్ రెడ్డి, కె. ప్రభాకర్ రెడ్డి, మిర్యాలగూడెం.

లేఖలు

నిజామ్ షుగర్ ఫ్యాక్టరీ రైతుల సమస్య

అయ్యా! నిజామాబాద్ జిల్లాలో గల ఎన్. ఎస్. ఎఫ్. బోడన్‌వారు తమ జోనులోగల చెరుకునకు హెక్టారునకు 36 మెట్రిక్ టన్నుల చెరుకును లెవీ రూపముగా తప్పనిసరిగా ఇవ్వవలెనని ఆదేశించినారు. ఈ జి. వో. లో కేవలము హెక్టారు అనే ఉన్నదని షుగర్ కెన్‌వారు చెప్పుచున్నారు. ఆర ఎకరము, ఎకరము, అంతకన్నా తక్కువ ఉన్నవారు ఏమైపోవాలి? సన్నకారు రైతులు ఖాందుసారి యజమానులవద్దకు వెళ్లి చెరుకు తీసుకోమని అడిగితే లెవీ పాసుబుక్కు చూయించేవరకు తీసుకొనము అని అంటారు. కావున ప్రభుత్వమువారు జి. ఒ. ను సవరించి కనీసం (1) హెక్టారువున్న వారికే లేవీ విధించగలరని కోరుతూ సన్నకారు రైతులను ఆదుకుంటారని ఆశించుచున్నాను.
జయ భూమప్ప, ప్రెసిడెంట్, దేశాయిపేట సహకార సంఘం, బన్సువాడ తాలూకా, వి. జి.

స్థయి ఫండు

అయ్యా! ఆంధ్రప్రదేశ్ సహకార సంఘమువారు సంస్థలలో పని చేయుచు శిక్షణకు వచ్చిన వారికి ఫూర్తిమీద ఉపస్థితి (స్థయిఫండు) స్థయిచ్చుచున్నారు. ఇంతకుముందు ఇతరులు శిక్షణకు వచ్చినవారికి కలిపి అందరికి నెలకు కొంత స్థయిఫండు ఇచ్చెడివారు కాని, ఈ సంవత్సరము సంస్థలో పని చేసి శిక్షణకు వచ్చిన వారికి మాత్రమే ఇచ్చెదరని, ప్రయివేటుగా వచ్చిన వారికి లేదని తెలియజేసినారు. పూర్వముమాదిరిగనే శిక్షణ పొందుచున్నటువంటి వారందరికి స్థయి ఫండు ఇచ్చునట్లు ఏర్పాటు చేయగలరని, లేదా వారికి యిచ్చు దానిలో కాస్తయినను పొందునటుల ఏర్పాటు చేయగలరని ప్రభుత్వము వారికిని, సహకార యూనియన్ అధ్యక్ష కార్యదర్శులకు, రిజిస్ట్రారుగారికి మనవిచేయుచున్నాము.
మునుగోటి యాదయ్య, ఇతరులు సహకార శిక్షణ కళాశాల, గన్‌పౌండ్రి, హైదరాబాద—1.

పాత నల్లకుంటలో చెత్త సమస్య

అయ్యా! మా పాత నల్లకుంటలో చాలామంది రోడ్డు మందర చెత్త చెదారము వేస్తున్నారు. ఎవ్వరు శ్రద్ధ వహించరు. ఎక్కడికన్నా వెళ్లాలనుకుంటె ఒక్కొక్కసారి రైట్లు వెయ్యరు మా పాట్లు ఒక్కొక్కసారి చెప్పలేనివి కావున ఈ మునిసిపాల్టీవారు శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరుచున్నాము.
బాబా ప్రసాదు, అరుణా ఫ్లాట్‌స్టోర్స్, సుల్తాన్ బజారు, హైదరాబాదు

ఎందుకు చదవటం?

అయ్యా! 4—1—76 న మీ పత్రికలోని విద్యార్థిలోకం' శీర్షికలో నవజీవన్ స్త్రీల కళాశాలలో చదువుతున్న పి. ఉషారాణిగారి సందేశం చదివి చాలా చింతించితిని.
ఆమె, "చదువు అనేది కేవలం విజ్ఞానంకోసం కాదు" అని వ్రాశారు. అయితే ఆమె బి. ఎస్. సి. ఎందుకు చదువుతున్నట్లు?
సి. మాధవి, కేర్ సి. గోపాలకృష్ణ గాంధీనగర్, కాకినాడ.

ఆకాశవాణి వివిధ భారతి

అయ్యా! వివిధభారతికి కేటాయించిన ట్రాన్సిస్టరు 100 కి. మీ వరకే పరిమితం అంతకు ఎక్కువ దూరంలో ఉన్నవారికి (మాకు) వినిపించుటలేదు. నిజామాబాదు, వరంగల్లు, కరీంనగరము మొదలగు తెలంగాణా జిల్లాలలోవారు అసలే వినలేకపోతున్నారు. వైజ్ఞానిక విషయాలు, విద్యార్థుల కార్యక్రమాలు, పద్యపఠనం, ఫిలిం సంగీతం, కథానికలు, నాటికల కార్యక్రమాలు వినే అదృష్టం మాకును, రాష్ట్రేతరులకును ప్రసాదిస్తారని ఆకాంక్ష. అట్లే యువవాణి కార్యక్రమాలు కూడా.
ఆర్. సాయిశ్రీ, హిందీ పండితులు, జి. పి. ఉ. పాఠశాల, రుద్రూరు. నిజామాబాదుబిల్లా, 503188

ఎందుకు పొడిగించాలి?

అయ్యా! 3—1—1976 నాటి పేపర్లో నటి జమునగారి ప్రసంగం చదివాను.
తిరుపతి సదస్సులో జమునగారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు. "1975 సంవత్సరము మహిళా సంవత్సరముగా ప్రకటించినా, మహిళల అభివృద్ధి జరుగలేదని, మరియు మహిళా సంవత్సరము గడువును పొడిగించమని మాచించారు." గడువు పొడిగించమనడం అర్థంలేని విషయం. మహిళా సంవత్సరము అని ప్రభుత్వం ప్రకటిస్తేనే అభివృద్ధి జరుగుతుంది లేకపోతే జరగదా? ఒకవేళ అభివృద్ధిని కాంక్షించి వృద్ధి చేస్తే, మహిళా సంవత్సరములోనే కాదు మిగతా రోజుల్లోనూ జరుగుతుంది.
యిన్. పి. రావు, కేర్ పి.వెంకటేశ్వరరావు ఎడ్వొకేట్ నారాయణపేట్, మెదక్‌జిల్లా 502286.

పన్నులు రద్దుచేయాలి

అయ్యా, రాయలసీమ ప్రాంతంలో వంటల పరిస్థితి బాగాలేదు. రైతుల బాధలని గమనించి కొన్ని పన్నులు రద్దు చెయ్యాలని ప్రభుత్వం వారికి మనవి చేసుకుంటున్నాము.
టి. సి. నారాయణరెడ్డి, అధ్యక్షుడు పగర యువకాంగ్రెసుసంఘం, గుంటకల్లు.

మనవి

లేఖలు రాసేవారు ఈ కింది సూచనలని గమనించాలని మనవి:

1. లేఖలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి.
2. లేఖకుల పేరు, పూర్తి చిరునామా (తెలుగు లిపిలోనే) స్పష్టంగా రాసి ఉండాలి.
3. ఎంత చిన్న లేఖలయితే అంత త్వరగా ప్రచురించే వీలు ఉంటుంది.
4. లేఖలని తగిన విధంగా తగ్గించి రాసి వేసే హక్కు సంపాదకుడుకి ఉంటుంది.

సంపాదకుడు,
ఆంధ్రపత్రిక.

ఇదినాలోచిస్తున్నం
కె. రామలక్ష్మి

కుదరే చాలు!

ఈ లోజార్లో చదువుకున్న పిల్లలు ఏలా మాట్లాడుకుంటారో? మీరు పసిగట్టాలి కుంటారు? అని ఎప్పుడేనా ఆలోచించండి. వాళ్లు మనతరంకంటే చాలా ముందు దూరతో ఆలోచిస్తున్నారని అర్థం అవుతుంది. అంతేకాదు వాళ్లు పూర్తిగా నేలమీద కాలాని నిలబడి ఆలోచిస్తున్నారు. మన తెలుగు అమ్మాయిల సంగతి ఏమోగాని, ఇక్కడి కాలేజీ అమ్మాయిలు ఎన్ని నాగరకపోటలు పోయినా వారి ఆశయాలు చాలా దృఢమైన పునాది నీదనేసి వున్నాయి అనిపిస్తుంది—వారి మాటలు వారి కోరికలు, వారి ఆశయాలు ఆశలు వింటూ వుంటే.

నా స్నేహితురాలి కూతురు పోస్టు గ్యాడ్యుయేట్ హాస్టల్‌లో వుంటే పూట అక్కడ గడపివలె వెళ్లాను. వాకు యువతలో సరదాగా కాలక్షేపం చెయడం బాగుంటుంది. వాళ్లు మన పెళ్లిళ్లలో, మనమధ్యలో, ఎక్కడైనా బూజులు పేరి గూళ్లు కట్టేయకుండా దులిపివేదులు లారు. మన సంకుచితత్వాలే—మన బేస బాలికి, మన అతి వినయాలకి, అతి సభ్యతలకి ఇరుగుడు వారిలో వదించడం.

భువనా దగ్గర అలోక నానా రాజ్య సమితిలో నానాభాషా వాగ్వివాదం లాగా లోచింది. అబ్బురకరం ఆలోచనలు ఘర్షణ పడుతూంటే చూచ్చానికి వినడానికి చాలా ముచ్చటగా వుంది.

దేశ పరిస్థితులంటి రేపునలో ప్రచురించబడే 'పల్లుపర్‌కోట్టం' దాకా, మహిళల స్థానంలోని నుంచి పెళ్లికి దుకు నిర్వచించడాకా, కట్నాల సమస్యలుండి కన్నులతో చెలగాటం ఆడే చిన్నబుద్ధికు అబ్బాయిలదాకా—అన్ని గొంతుకలు, అన్ని భాషలలో ఏకకంఠంగా మాట్లాడేస్తున్నారు. 'ఇంటికి పిల్లలు చదువుకోవడం వల్ల మీ అభిప్రాయం ఏమిటి? అడ్డుగా చెప్పుకుంటాడేనా వాడిన ప్రశ్నలు అయింది. అర్థిపంచ్రులు పిల్లల పెళ్లిలో అలా అన్న లేదాలు జరుపుకోవడం అని సంప్రదాయం పోయింత కాలం ఆడపిల్లల ఇలా 'దర్శన' విలువను అమ్మాయి జాగ్రత్తదానికి చూస్తారు. అంది—అంగ పూవిని ఏగుకుంటూ వో అమ్మాయి 'చదువు చెప్పిస్తున్నారు. బుద్ధులు అప్పగిస్తున్నారు. కాని అడపిల్ల కూడా వో వ్యక్తి అన్న భావన కలిపించిన అర్థి తల్లిదండ్రులకే రోజులే—పైవాళ్ల కెలా వుంటుంది?' అడిగింది ఇంకో అమ్మాయి. 'అందుకే పిల్లలు చదువుకుని ప్రయోజనంలేదు. కాస్త లోకజ్ఞానం కూడా వుండాలిగద. నేం ఏదో పెద్ద వాళ్లం ఆడపిల్లకి పెళ్లి చేయడం మా ఏధిగా బాధ్యతాయ పడతాం—తిరగబడుతుంది మీరు. కట్నం యిస్తే నేం పెళ్లి చెయకోం అని మీ రెండుకు పట్టుపట్టారు?" అడిగాను 'ఏడ్చి మొట్టుకుని మా మెడలు వంచెది మీకే కదండీ' అంది నవ్వుతూ ఒక అమ్మాయి 'ఎలాగా పెళ్లి గురించి వచ్చింది—వరి మీత సంబంధాలపై మీ వూహ లేలా వున్నాయి?' అన్నా. అంతా 'దాంట్లో తీప్ బస్' అంటూ అరిచారు. 'ఏంచెత? కన్ దానికి బద్ధకించి అని కొందరు పురుషుం అభిప్రాయం'అన్నాను. దానికి ఒక అమ్మాయి మండిపడింది! కనిపించడం ఆపా పాపి పని కాదని ఎప్పటికీ తెలుగ వాడూ తెలుసుకోలేడు. ఎప్పటికీ ఆ కష్టం ఆలగాడికి రెరియదు కనుక! చాలా నెమ్మదిగా వున్న వో అమ్మాయి అంది అంతే కాదు. 'మా ఇంట వేం పడక్ కండుగురం. అందరికీ అన్నీ ఎప్పుడూ లేవు. మా అక్క యింట ఇప్పుడు ఇద్దరే—వారికి అన్నీ వున్నాయి. యీ సమస్య గట్టిగా ఆలోచిస్తే అంత సింపుల్' అంది. అంత కొద్దిమాటలో ఎంత సత్యం అమిడ్చింది! ఆశ్చర్యం వేసింది నాకు. మంది ఎక్కువ అయితే మజ్జిగ పల్చనేకద!!

చిత్రవిచిత్రం

మనసిచ్చిందొకరికి, మగువైంది మరొకరికి!

జయసుధ మాంచి వయసులో వుంది. పెరిగే వయస్సుతోబాటు మనసు కూడా పెరిగింది అనేలో. మురళీ మోహన్ ప్రేమకు బానిసైంది. ప్రేమను పంచుకోవాలని, పెంచుకున్నారు ఇద్దరూ ఎన్నో ఆశలు. కానీ పరిస్థితులు వారి ప్రేమకు అడ్డు వచ్చాయి. వారి భావాలకు సంకెళ్ళు వేశాయి. ఊహించని పరిణామాలు జరిగిపోయాయి.

వయస్సుమళ్ళిన వ్యక్తితో, వయసులో వున్న జయసుధకు పెళ్ళి జరిగింది. ఆశిం చింది అందకుండా పోతే కృంగి పోతారు కొందరు కన్నీళ్ళు. కానీ జయసుధ అలా కృంగి పోలేదు. ఈ జీవితం మరొకరి జీవితంలో వసంతం వండిస్తుందని తోసి పొంగిపోయింది.

మనసిచ్చిందొకరికైనా, మగువైంది మరొకరికి జయసుధ. ఏందుకిలా జరిగింది? ఎదురుచూడని ఈ పరిణామాలు ఎలా జరిగాయి? అనే ప్రశ్నలకు సమాధానమే శ్రీ అన్నపూర్ణా సినీఎంటర్‌ప్రైజెస్ వారి "జ్యోతి" చిత్రం.

జ్యోతిగా జయసుధ, సుధ ప్రేమికుడిగా మురళీమోహన్, ఆయన జీవిత భాగస్వామిగా గుమ్మిడి నటించిన ఈ చిత్రంలో పద్మనారాయణ, రావు గోపాలరావు, గిరిబాబు, జయలక్ష్మి, ఎయాదేవి ముఖ్య పాత్రధారులు.

క్రాంతికుమార్ నిర్మించిన ఈ చిత్రానికి పి. ఆనందరామం నవల మూలం. కె. రాఘవేంద్రరావు దర్శకత్వం సమకూర్చిన ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతం, సత్యానంద్ పంభ పటలను, విన్సెంట్ కెమెరాను, అంకిరెడ్డి కూర్పును పనిచేశారు.

— శ్రీనివాస్

ఛెళ్లుమనేలా...

"ఇతను మనక్కావలసిన కుర్రాడు — కాబట్టి సినిమాల మీద ప్రశ్నలేసి పంపేద్దాం!"

సినిమాల్లో 'లవ్'

ఈ మధ్య వస్తున్న సినిమాల్లో లవ్ సీన్లు ఎలావున్నాయి అని ఎవరివంటవా అడగాలనిపించింది. అంటే మా తరం వాళ్ళజవాబులే బావుంటా యని వచ్చి కొందరిని అడిగాను. వరదాగా వచ్చారు. కొందరు. ఇంకొందరు 'వ్య'అన్నారు. అసలుముందుగా మీరు ఏ సినిమా చూసి వచ్చారన్నాను. 'పిండి'అని అన్నారు మెజార్టీ. ఎందుకూ? అంటే జీవితాన్ అని, బావుంటాయని అన్నారు. మరి సినిమాల్లో?' అనగానే ఇంకాస్త్రిగా కావాలి. ముఖ్యంగా లవ్ సీన్లు అన్నారొకరు.

"స్పష్టికలో బయట్టేరి, తర్వాత మండలంలో నల్లని, మరోకరు ఇలా అంటూ అందుకుని, ఒక్కొక్కరూ మిగతా



కొంచెం కొంచెం పాట పాడుతూ, తిరిగి భూమికి చేరేసరికి కంప్లీట్ చేస్తారు. మిగతా గ్రహాలెవ్వన్నా మనకి కనిపించని గ్రహం కూడా దొరకదు. ఇట్టువంటి బాడ్‌లక్"అంటూ వాపోయాడొమిత్రుడు. ఆ కర్థం కాక 'అదివిటే?'అన్నాను.

'ఇందులో చెప్పాల్సింకుంది. సినిమాల్లో లవ్‌సీన్లు లేదా లవ్‌స్టోర్లలో సినిమాలా లేదా లవ్ సినిమాలు సినిమాలో లవ్‌లా అన్ని దర్టీ దర్టీ'అని అన్నాడొక మిత్రుడు వెంటనే.

'ఇంతకీ మీకెలా వుండాలి?' అన్నాను.

'చాలా ఉదాత్తంగా, బ్యూటిఫుల్‌గా మరీ చెప్పాలంటే "మోర్బలెస్"అనిపిస్తే



సూపర్ అంటారు కాని లవ్‌సీన్లు చూసేటప్పుడు ఎగ్జైట్‌అయ్యేలావుండకూడదుఅన్నాడు.

వెంటనే నేను వోటేసి ఇంకా బాగా వుండేట్టు తీస్తే బావుంటుంది కదా అని ఇంటికి వచ్చాను.

ఇంతకీ చెప్పేదేమిటంటే మన తెలుగు సినిమాల్లో లవ్‌సీన్లు అంతగా బావుండవు. హిందీలో కొంత పర్లేదు కాబట్టి, తెలుగు హీరో హీరోయిన్లుకూడా హిందీ వాళ్ళలాగా ప్రేమించుకుంటే బావుంటుంది—అని అనుకునే బావుండటం లేదు—ఇంకాబావుండేలా చక్కగాతియ్యాలి అనిఅన్న మిత్రులందరితోటీ ఏకీభవిస్తాను.

—జీడిగుంట వెంకట్రావు,
4.3.108 / 3, జీవిఎస్‌బాగ్, వనస్థలీపురం, హైదరాబాద్500001.

వెల్దండ యువజన సమాఖ్య కార్యవర్గం

వెల్దండ, ఫిబ్రవరి 1: గనెం 13న వెల్దండ యువజన సమాఖ్య సర్వ సభ్య సమావేశం ఇక్కడ జరిగింది. ఈ క్రింది వారు కార్యవర్గానికి ఎన్నిక అయ్యారు.

అధ్యక్షుడు: శ్రీ గోరంతల వీరేశము, ఉపాధ్యక్షులు: శ్రీ బి. మురళి, ప్రధానకార్యదర్శి శ్రీ నిమ్మ రామచంద్రా రెడ్డి, కార్యదర్శి శ్రీ బి. యాదగిరి, కోశాధికారి: శ్రీ డి. చంద్రమౌళి, సభ్యులు: శ్రీయుతులు జి. నీరేశయాదవ్, పి. మనోహర్, యస్. వెంకటేశ్వర్లు, ఏ. ఆంజనేయులు, నర్సకృష్ణ రెడ్డి.

అటవీశాఖోద్యోగులకు నగదు బహుమతులు

హైదరాబాదు, ఫిబ్రవరి 2: రాష్ట్ర ప్రభుత్వ అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ ప్యూటీ రేంజి ఆఫీసరు శ్రీ రాజా సుబ్బారెడ్డి, ఫారెస్టర్ శ్రీ సయ్యద్ మునీబుద్దీన్ తదితరులు, వారు తమ విధి నిర్వహణలో ప్రతిభా విశేషాలు చూపినందుకు రు. 50 లు నగదు బహుమతి మంజూరు చేశారు. ఈ అధికారులకు రిపబ్లిక్ దినోత్సవం నాడు బహుమతులు పంచిపెట్టబడినవి.

విద్యార్థులకు తృతీయ గణిత పోటీలు

హైదరాబాదు, ఫిబ్రవరి 2: ఆంధ్రప్రదేశ్ గణితోపాధ్యాయుల సంఘం ఎస్. ఎస్. సి. స్థాయిలో, ఇంటర్మీడియేటు స్థాయిలో రాష్ట్ర విద్యార్థులలో గణితంలో ప్రతిభావంతులైన వారెవరో కనిపెట్టడానికి ఉద్దేశించబడిన 'తృతీయగణిత పోటీలు' లేదీ జరుగుతాయి. ఆ రోజు మధ్యాహ్నం రెండుగంటల నుండి 5 గంటలవరకు జంట నగరాలలోని వివిధ కేంద్రాలలో మూడుగంటల సేపు గణితంలో వ్రాత పరీక్ష జరుపబడుతుంది

ప్రశ్నపత్రం ఆంగ్లం, తెలుగు, ఉర్దూ, హిందీ భాషలలో ఉంటుంది. విద్యార్థులు ఈ భాషలు వేటిలోనైనా జవాబులు వ్రాయవచ్చును. పోటీలో పాల్గొనే ఒక్కొక్క విద్యార్థి మూడు రూపాయల ప్రవేశ రుసుమును కట్టాలి.

మన యువతీ యువకులలో గణితంలో సృజనాత్మకశక్తి కలవారెవరో తెలుసుకుని వారు భవిష్యత్తులో మేటి గణితశాస్త్రజ్ఞులుగా తయారు కావడానికి సాయపడటం ఈ పోటీలను నిర్వహించడంలోని ఉద్దేశం. క్రింది చేదాది ఈ పోటీలు ఘన విజయాన్ని సాధించాయి, ఒక్కబంటనగరాలలోని విద్యాసంస్థలనుండే వెయ్యిమంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు.

భారత-అమెరికా శాస్త్రవేత్తల మధ్య సహకారం

సమష్టి ఉపసంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: భారత, అమెరికా దేశాల శాస్త్రవేత్తల మధ్య ప్రయోజనాత్మక సంబంధాలు నెలకొల్పాలని శాస్త్ర సాంకేతిక విషయాలకు సంబంధించిన ఉభయ దేశాల ప్రతినిధులతో కూడిన సమష్టి ఉపసంఘం ఆశిస్తోంది.

3 రోజులపాటు సమావేశమైన ఈ ఉపసంఘం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఉభయులకు ప్రయోజనాత్మకమైన రంగాలలో శాస్త్రీయ సహకారాన్ని తాము అంగీకరించిన ప్రాథమ్య క్రమంలో కొనసాగించడంగురించిచర్చించినట్లు తెలియజేయబడింది.

మాడూరిసమస్య

నాంచారిపేట కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

మా వూరిలో కంకరరోడ్లు లేవు. పక్క వూళ్లకి పోవాలంటే ఎంతో ఇబ్బందిగా ఉంటుంది.
డి. సత్యనారాయణ, నాంచారిపేట, చాడపోస్టు, వయా ఆత్మకూరు, రామన్నపేట తాలూకా, (నల్లగొండ)

5వ సర్గ

అయోధ్యా కాండ

యామిజాల పద్మనాభస్వామి

సవైనం ప్రశ్రితం పృష్ట్వా
స భాష్యాభి ప్రసాద్యచ
ప్రేషయామాస పూర్వయార్ రామ
మిత్యువాచ పురోహిత: 8

రాముని చెయూలతో వసిష్ఠుడు రథం మీంచి క్రిందికి దిగి విలుకాండ్రలైన రాముణ్ణి అభినందించాడు. కుశలప్రశ్న చేశాడు. లోనికి వెళ్లి రామునిచ్చిన ఆసనంపై కూర్చుని ఇలా అన్నాడు:

ప్రసన్నస్తే పితా రామ!
యౌవ రాజ్య మవాప్స్యసి
ఉపవాసం భవాద్య
కరోతు సహ సీతయా 9

సిద్దిపేటలో కొత్త బస్సుస్టేషన్

శ్రీ చౌక్కారావు ప్రారంభోత్సవము

సిద్దిపేట, ఫిబ్రవరి 1: ఇటీవల రూ. 6 లక్షలతో నిర్మించిన బస్ స్టేషనుకు మంత్రి శ్రీ చౌక్కారావు ప్రారంభోత్సవము చేశారు. ఆర్. టి. సి. 3 లక్షల సంపాదించి నందుకు నిబ్బందిని అభినందించారు. రోడ్డు బాగు పడితే బస్ జీతాలు పెరిగింపు గలమని, రోడ్లను అగ్నిటీ బాగు చేయుటకు ప్రభుత్వము పద్ధ నిధులు కావని, జిల్లాకు కేటాయించిన పిటురుండి కొంత పిగిని కేటాయించి రోడ్లను బాగు చేయాలని సూచించారు. ప్రజాపనులు యెడల కార్పోరేషన్ ఉద్యోగులు ఏర్పాటుగా మెదలవలసిని కోరారు.

మొదట ఆర్. టి. సి. కార్పోరేషన్ డి వ్యూలో జనరల్ మేనేజరు శ్రీ అనంతప్పగారం పలుకుతూ, సిద్దిపేటనుండి ఆర్. టి. సి. గత 35 సంవత్సరములు నుండి బస్సులు నడుపు చున్నదని, ఇక్కడ నిర్మించిన బస్ స్టేషన్ అధునాతనమైనదని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సభకు శ్రీ సర్పంగరావు (ఆర్. టి. సి. డైరెక్టర్) అధ్యక్షత వహించారు.

సాసిక శాసన సభ్యులు శ్రీ ఎ. కిషన్ మోహన్ అల్లీ పూర్, సంగారెడ్డి, తొగుట, పిరిచిల్లా వరకు ఆర్. టి. సి. బస్‌లు నడుపు వరాని గత సంవత్సరము తాము కోరామని, ఈ మధ్యనే సంగారెడ్డి, అల్లీ పూర్‌లకు బస్‌లు నడుపుతుండగా హైకోర్టు నుండి స్టే తెచ్చుకున్నారని తెలిపారు మరో శాసన సభ్యుడు శ్రీ ఖుసీ. రాంచంద్రారెడ్డి హైదరాబాదుండి దుబ్బాకకు రాజధాని సేట మీదుగా ఆర్. టి. సి. బస్‌లు నడుపు వలసినదిగా కోరారు. ఇప్పుడు బస్ స్టేషన్ నిర్మాణానికి ప్రయత్నం చేసిన శ్రీ పి. వి. రాజ, కమలుద్దీన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ పి. రాంచంద్రారెడ్డి ఈ బస్ స్టేషన్ ప్రక్కన గల స్థలము: రిజుకొని ఇంకా ఎక్కువ సౌకర్యములు కలిగించాలని కోరారు. అన్ని రాష్ట్రాల కేంద్రములో అధునాతనముగా బస్ స్టేషన్స్ నిర్మించా లన్నారు. కొన్ని రోడ్లను బాగు చేయుటకు రాష్ట్రోపకరణ కొంత నిధులు ఇచ్చిన చో రోడ్లు బాగు చేయుటకు వీలవుతుందని అన్నారు.

శ్రీ సర్పంగరావు ఇప్పటికి 50రూపాయలు ఆర్. టి. సి. వారు స్వాధీనం చేసుకున్నారని, మిగిలిన రూపాయలు త్వరలో స్వాధీనము చేసుకోగలమని అన్నారు. బస్ సంఖ్య కూడా 2400 నుండి 4600 వరకు పెరిగాయని, ప్రయాణికులను దృష్టిలో వుంచుకొని అన్ని కేంద్రములలో అధునాతనముగా బస్ స్టేషన్స్ నిర్మించ గలమన్నారు, ఈ నూతన బస్ స్టేషన్‌ను ప్రయాణికులు సక్రమముగా వినియోగించు కోవాలని కోరారు.

ఆర్. టి. సి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వందన సమర్పణలో సమావేశం ముగిసింది. (వ్య. వి.)

అన్ని మార్కెటింగ్ కమిటీలపై దర్యాప్తు

శాసన మండలిలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 2 : పెద్దపల్లి జిల్లాలోని సహకార మార్కెటింగ్ సంఘాలపై వచ్చిన ద్రవ్య దుర్వినియోగాలపై పణం దృష్ట్యా 21 జిలా సంఘాల కార్యకలాపాలపై దర్యాప్తు జరుపవలసిందిగా రాష్ట్ర సహకార శాఖను ప్రభుత్వం ఆదేశించినట్లు, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు నేడు శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో నెల్లడించారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు అడిగిన ప్రశ్నకు సహకార మంత్రి తరఫున సహకారమిస్తూ, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలలో రూ. 92 లక్షల మేరకు ద్రవ్య దుర్వినియోగం జరిగినట్లు 186 ఫిర్యాదులు అందాయని, వాటిలో 42 కేసులకు సంబంధించి, దర్యాప్తు పూర్తి అయిందని, మరో 85 కేసులలో దర్యాప్తు జరుగుతోందని ఆయన చెప్పారు.

ప్రధాన ప్రశ్నపై ఉల్బణమైన అనుబంధ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, దర్యాప్తు జరుగు తోందని: దర్యాప్తు పూర్తయిన వెంటనే అందిన మీదట చర్య తీసుకోవడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

పేదయాత్రికులకు తలదాచుకునే వసతి

నగరానికి వచ్చే పేద యాత్రికులు తలదాచుకునేందుకు గాను ఒక హాస్టల్ వంటి దాన్ని నిర్మించే విషయం ప్రభుత్వం ఆలోచించ గలదని టూరిజం మంత్రి డా. పి.హెచ్. దేవానందరావు నేడు శాసన మండలిలో హామీ ఇచ్చారు.

నగరంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణంపై శ్రీఆదినారాయణరెడ్డి వేసినప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, మంత్రి ఈ హామీ నిచ్చారు.

ప్రధాన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఫైవ్ స్టార్ హోటల్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించగా ప్రభుత్వ రంగంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించే ప్రతిపాదన లేదని కేంద్రం సూచించిందని, ఆపైన త్రీ స్టార్ హోటల్‌గురించి రాష్ట్రం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతోందని మంత్రి చెప్పారు.

ప్రధాన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చిన మీదట పలువురు సభ్యులు ఎక్కువ డబ్బులు గుంజే పెద్ద హోటళ్ళ కన్నా చిన్న హోటళ్ళలో సామాన్య యాత్రికులు తలదాచుకోడానికి వసతి వచ్చే హాస్టళ్ళనో నిర్మించడం అవసరమని సూచించారు.

ఎంట్రెన్స్ పరీక్ష రద్దుచేసే ఆలోచన లేదు

వైద్య విశాలలో అభ్యర్థులను చేర్చుకోవడానికి జరిపే ప్రవేశ పరీక్షలకు స్వస్తి చెప్పే ఆలోచన లేదని ఆరోగ్య వైద్యశాఖా మంత్రి శ్రీ కె. రాజమల్లు, శ్రీ ఎస్. రామకృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మహిళ విశ్వవిద్యాలయం

స్త్రీల విద్యా వ్యవహారాల గురించి పరిశీలన జరిపేందుకు డా: ఎస్. శ్రీదేవి అధ్యక్షతన నియమించబడిన సంఘం నివేదిక అందిన మీదట మహిళలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే విషయంపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని విద్యా మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు శ్రీ కె. కోటీశ్వరరావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. స్త్రీల విద్యకు సంబంధించిన అన్ని సమస్యల గురించి పరిశీలన జరుపవలసిందిగా ఈ సంఘాన్ని కోరడం జరిగిందని సంఘం నివేదిక దెల్లాళ్ళలో అందవచ్చునని ఆయన చెప్పారు.

రెవెన్యూ తాలూకాల పునర్వ్యవస్థీకరణ

ఇప్పుడు పున్న పంచాయతీ సమితులలో సమానమైన పరిధి పుండేట్టు, రెవిన్యూ తాలూకాలను పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదన గురించి ప్రభుత్వం పరిశీలిస్తోందని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు శ్రీ వీ. చెంగల రెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

పాఠ్యపుస్తకాలు

వర్తమాన విద్యా సంవత్సరంలో పాఠ్యపుస్తకాల కొరత సంభవిస్తే దానిని నివారించడానికి గాను 1976—77 సంవత్సరానికి ముందుగానే 22. 20 లక్షల పుస్తకాలు ముద్రించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ఏదయినా ఒక ప్రాంతంలో కొరత ఏర్పడితే దానిని నివారించడానికి ఒక డిపో నుంచి మరొక డిపోకు పుస్తకాలు పంపే ఏర్పాట్లు కూడా చేయబడినవని విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు శ్రీ ఎం. బాలకృష్ణమ్మ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

రాష్ట్రంలో వర్తమాన విద్యా సంవత్సరంలో 100. 55 లక్షల పుస్తకాలు కావాలని అంచనా వేయబడినదని ఆయన చెప్పారు. ముద్రణాలయంలో సంవత్సరానికి 75లక్షల పుస్తకాలను ముద్రించడం సాధ్యపడుతుందని పోవర్ స్కీము పని చేయిస్తే 100. 55 లక్షల పుస్తకాల ముద్రణ సాధ్యపడుతుందని మంత్రి చెప్పారు.

వైమానిక సిబ్బంది ప్రధానాధికారి పదవీ బాధ్యతలను ఎయిర్ చీఫ్ మార్షల్ ఓ. పి. మెహ్రానుండి నూతన ప్రధానాధికారి హెచ్. మల్హోంకర్ స్వీకరిస్తున్న దృశ్యం.

వాణిజ్య పంటలపై పన్నుల సర్చార్జీ

మాఫీకి శాసనసభలో అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 2: ఈ ఏడాది అధిక వర్షాల వల్ల మెట్ట పంటలు దెబ్బతిన్న దృష్ట్యా వాణిజ్య పంటల పన్ను సర్చార్జీ మాఫీ చేయాలని ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. రంగదాసు యివాళ ఉదయం శాసన సభలో సూచించారు.

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శ్రీ రంగదాసు మాట్లాడుతూ గ్రామీణ ఋణాలపై మారిటోరియం విధించిన దృష్ట్యా ప్రత్యామ్నాయ పరపతి సౌకర్యాలు వెంటనే కల్పించాలని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టు కింద మునిగిపోయే 90 గ్రామాల వారికి వెంటనే పునరావాసం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ పాగా పుల్లారెడ్డి (కాం) పురపాలక సంఘాల అధ్యక్ష పదవులకు కూడా ప్రత్యక్ష ఎన్నికలు జరపాలని సూచించారు.

శ్రీ పైడిపల్లి బేగ్ (కాం) చిత్తూరు జిల్లా అస్పృశ్యత మెరుగుపరచాలని, భారతీయ వైద్యంలో శిక్షణ యిచ్చే ఒక కళాశాల స్థాపించాలని కోరారు. ఉర్దూ భాషాభివృద్ధికి అకాడమీ ఏర్పాటు చేసినందుకు ఆయన ప్రభుత్వాన్ని అభినందించారు.

శ్రీమతి ఫతిమున్నీసా బేగం (కాం) మాట్లాడుతూ, నాగార్జున సాగర్ నీరు గుంటూరు జిల్లాలో కాల్వ నీవారు గ్రామాలకు అందేట్టు, చూడాలని కోరారు.

శ్రీమతి ఎస్. విజయలక్ష్మి (కాం) రహదార్ల అభివృద్ధి ఎక్కువ కర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్‌కు సమంజసమైన రేట్లు నిర్ణయించాలని ఆమె అన్నారు.

శ్రీ ఎ. శ్రీరాములు (పీ. డీ.) నిటివాడకం సక్రమంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు

శ్రీ సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ (మజ్లిస్) మాట్లాడుతూ, అల్ప సంఖ్యాకవర్గాలకు న్యాయం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిప) హరిజనులపై అత్యాచారాల నివారణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గోదావరి జలాల బప్పందానికి ఆమె హర్షం వ్యక్తపరిచారు.

శ్రీ గజానో (కాం) రాయలసీమ క్షామ ప్రాంతాల్లో కొత్త రెవిషన్ యివ్వాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. జప్పు (కాం) విద్యనీటి పనులు అమలుకు ప్రాధాన్యత యివ్వాలని కోరారు. చేనేత కార్మికులకు దినసరి చేతనం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉరవకొండ నల్ తాలూకాకు తాలూకా స్థాయి యివ్వాలని ఆయన సూచించారు.

శ్రీ బి. రామశర్మ (కమ్యూ) ప్రపంచ బాంకునుండి నిధులు సమకూర్చి నాగార్జున సాగర్ ఎగువ కాల్వ నిర్మాణం పూర్తిచేయాలని సూచించారు.

శ్రీ పై. సూర్యనారాయణ మూర్తి (కాం) అత్యవసర పరిస్థితి సామాన్య ప్రజల స్థితి గతులను మెరుగు పరచడానికి తోడ్పడిందని అన్నారు.

శ్రీ పి. వెంకటయ్య (కాం) కొడంగల్ ప్రాంతంలో భూస్వాముల దుర్వర్తనాలను అణచి వేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ సౌకర్యాలను విస్తరింప జేయాలని చెప్పారు.

శ్రీ పి. సన్యాసి రావు (కమ్యూ) అత్యవసర పరిస్థితిని సమర్థించారు. 20సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలు గూర్చి ఎప్పటికప్పుడు పర్యావలోకనం జరగాలని, కార్యక్రమం ప్రాధాన్యత గురించి విశేష ప్రచారం జరగాలని సూచించారు.

శ్రీ పి. వి. కె. రావు చర్చలో పాల్గొన్నారు.

ఆర్థికరంగంలో ప్రధాని నూతనదృక్పథం చేసిన మేలు

హైదరాబాదు, ఫిబ్రవరి 2 : ఆర్థిక వ్యవస్థకు సంబంధించి క్రొత్త ఆలోచనా దోరణికి నిర్మాణాత్మక రీత్యాను, ఆచరణరీత్యాను శక్తిని, దొరుకు ప్రసాదించడమే శ్రీమతి ఇందిరాగాంధి సాధించిన గొప్ప విజయము పరిశ్రమలు— పాత పరిశ్రమలకాక నూతన మంత్రి శ్రీ పి. శర్మ చిన్న పరిశ్రమల నూతన పరిశ్రమిక వాటిలో ప్రదర్శన మంటపం స్థాపన సమకాయాలని శంకుస్థాపన గావిస్తూ చెప్పారు నేను సమాధానం పేద, బలహీన వర్గాల తీపన ప్రసాదాలు పెంపొందించడానికి 20 సూత్రాల కార్యక్రమం తత్ఫలితంగా ఏర్పడిన క్రొత్త ఆయుధంగా పర్కొంటారు.

జాతి ఆర్థిక వ్యవస్థ పిక్షరణకు కొలత బద్ధగా ఇంతవరకు మొత్తం జాతీయ ఉత్పత్తిని లెక్కలోకి తీసుకునేవారు. దాని క్రమంగా దారిస్థానే మెజారిటీ ప్రజలకు మొత్తం జాతీయ సౌఖ్యం అనే కొలతబద్ధ వాడుకలోకి వచ్చింది. శ్రీమతి ఇందిరాగాంధి జాతీయ స్థాయిలోనే గాక అంతర్జాతీయ స్థాయిలో కూడా ఈ క్రొత్త దృక్పథాన్ని ప్రాముఖ్యం లోకి తెచ్చిన వ్యక్తిగా పరిగణింప బడుతున్నారు.

"సహకార • పారిశ్రామిక వాడకం క్రొత్త సాహసాన్ని చూపుతున్నందుకు హర్షించారు. గత పదేండ్ల కాలంలో మనం ఎన్నో కటిన సవాళ్లను ఎదుర్కొన్నాము. కటిన శ్రమలో అద్భుతమయిన అభివృద్ధిని సాధించగలిగాం. మన ప్రధానమంత్రి సాహసం ఈ దశాబ్ది కాలంలో పేర్కొనదగిన ఒక విశేషం. ఆమె మాటలు, నేతలు, నిర్ణయాలు అన్నింటిలోను ఇది కనబడుతుంది.

"పారిశ్రామికుల ఎదుట బరువులను మోయలేక కొందరు ఆలస్యం పడుతుకునేవారు మరి స్థానం అయిన సమస్యలు, దారి తప్పిన ప్రతిపత్నాలు ఇవన్నీ వారికి బరువుగానే పరిణమించి వుండేవి. కాని శ్రీమతి గాంధి కాలంలో అయోమయాలు లేకుండా సాహసోపేతమైన నిర్ణయాలు గైకొన్నారు. అవి చివరకు దేశానికి లాభదాయకంగానే పరిణమించాయి. ఇవి ఆమె దూరదృష్టికి విజ్ఞతకు తార్కాణం."

రాజధానివార్తలు

ఎగ్జిబిషన్‌లో బహుమతి ప్రదానం

ఇక్కడ పారిశ్రామిక ప్రదర్శనలోఉద్యాన కృషికి సంబంధించిన బహుమతులప్రదానం (త్రం 5—30 గంటలకు గాంధి శతాబ్ది హాలులో, వ్యవసాయ, రవాణా శాఖలమంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రదానం చేస్తారు.

రోటరీ అవార్డులు

రోటరీ అవార్డులను బహుకరించడానికి రోటరీ క్లబ్ వారు సాయంత్రం4గంటలకు సికిందరాబాద్ గాంధి ఆస్పత్రిలో సభజరుపుతున్నారు. స్పాన్సర్స్ శ్రీమతి కాక్‌స్టన్స్ వైకేర్, దాయ శ్రీమతి ఆర్ విన్‌మేరీలకు రోటరీ క్లబ్ తరఫున వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్. మాధురీ బహుమతులను అందజేస్తారు.

అఫ్ఘాన్ సాంస్కృతిక ప్రతినిధి వర్గం

సాంస్కృతిక మార్పిడి కార్యక్రమం క్రింద భారత ప్రభుత్వ ఆహ్వానంపై నలుగురు సభ్యులతో కూడిన అఫ్ఘానిక సాంస్కృతిక బృందం హైదరాబాదులో సంగీత కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఫిబ్రవరి 3వ తేదీన వస్తున్నది.

ఈ కార్యక్రమం ఉస్మానియా విశ్వ విద్యాలయ ఆవరణలో మాగూరు ఆడిటోరియంలో ఫిబ్రవరి 3 వ తేదీన సాయంత్రం 6 గంటలకు ఏర్పాటు చేయబడింది.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : భారతీయ వస్తు ప్రామాణిక సంస్థ వారి యోగ్యత చిహ్నం సంపాదించడానికి అర్హమయిన పారిశ్రామిక సంస్థలకు వస్తీ చార్జీలలో అర్ధ శాతం రిబేటు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పెట్టుబడి సహాయ సంస్థ నిశ్చయించింది.

ఫిబ్రవరి నుంచి ఇది అమలులోకి వస్తుంది

లారీ ప్రమాదంలో ఇద్దరి మృతి

(స్వకీయ విలేఖరి)

జగ్గయ్యపేట, ఫిబ్రవరి 2 : ఇక్కడికి బదు కిలో మీటరు దూరంలో ఉన్న చిల్లకల్లులో నిన్న ఉదయం ఏడు గంటలకు జరిగిన ఘోరమైన లారీ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడ మరణించారు.

ఈ లారీ విజయవాడ నుండి హైదరాబాదుకు తరలించడానికి తీసుకుని వెళ్ళుతుంది. లారీ పెద్ద వేపిట్టుకు గ్రుద్దుకోవడంతో డ్రైవరు శ్రీ దూదల సత్యనారాయణ (25 సం.), కాబిన్‌లో కూర్చున్న మరో డ్రైవరు శ్రీ మహమ్మద్ అబ్దుల్ రహమాన్ (45 సం.) మరణించారు. వారి శవాలను బయటికి తీయడానికి క్రిందపడిపోయిన చెట్టు కొమ్మలను నరికివేయాల్సి వచ్చింది. లారీ ముందరి భాగం పూర్తిగా పాడై పోయింది.

వేదాద్రి క్రాస్ రోడ్డు సమీపంలో రోడ్డుకు ఎడమ వేపున ఈ చెట్టు ఉండేది. అశ్రద్ధగా, దూకుడుగా లారీని నడపడంవల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది.

సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. చంద్రశేఖరం, సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. సూర్యనారాయణబాబు దర్యాప్తు జరుపుతున్నారు.

వరంగల్ క్లాత్ షాప్ సిబ్బంది సంఘం మహాసభ

వరంగల్లు, ఫిబ్రవరి 2: స్థానిక క్లాత్ షాప్ ఎంప్లాయిస్ యూనియన్ తృతీయ మహాసభ సంహాధ్యక్షులైన శ్రీ మడిపెల్లి కొమరెల్లి అధ్యక్షతను నిన్న జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఆల్‌షాప్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్ ప్రారంభోత్సవం చేస్తూ దుకాణ ఉద్యోగులు తమ శక్తిని పెంపొందించుకొని తద్వారా హక్కులను సాధించుకోవాలని అన్నారు. గ్రాట్యూటీ విషయమై రాష్ట్ర ప్రభుత్వం తగు విధముగా సవరించి చట్టాన్ని రూపొందించి అట్టి సదుపాయములను గుమాస్తాలకు లభింప చేయుటకు అనుకూలముగా ఉందని ప్రకటించారు.

శ్రీయుతులు ఆరుసం కొమురయ్య, అంకం అమలయ్య, జి. వి. రామకృష్ణారావు తదితర గుమాస్తా సంఘనాయకులు ఉపన్యసించారు.

ఈ దిగువ తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించ బడినాయి. గ్రాట్యూటీ సదుపాయములను వెంటనే దుకాణ ఉద్యోగులకు లభింపజేయుటకు పిల్చును శాసనసభలో ప్రవేశ పెట్టవలెను. గృహవసతులకై నివేశనస్థలాలు కేటాయించాలి. కనీస వేతనాలు రూ. 250 నిర్ణయించి, పాయింటు ఒక్కింటికి ఒక రూపాయి కరువుభత్యం జోడించి వెంటనే అమలులో పెట్టాలి. జాతీయ సెలవులు, పండుగ శెలవుల, అం. ప్ర. షాప్స్ అండ్ ఎస్టాబ్లిషమెంట్సు 1966 చట్టంలో ని 25 (1) వ నిబంధనలక్రిందికి ప్రకటించాలి. శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ఈ సభ బలపరుస్తూ దీనిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ అట్టి సౌకర్యాలు దుకాణ ఉద్యోగులకునూ లభించేయాలని కోరడమైనది. రాష్ట్ర ఉభయ శాసన సభలలో దుకాణ ఉద్యోగులకు కూడ ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరడమైనది.

ఈ సభకు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఆమోదించినది. శ్రీయుతులు మడిపెల్లి కొమరెల్లి అధ్యక్షులు, కె. రాజయ్య ఎం. వీరస్వామి ఉపాధ్యక్షులు, ఆడెపు రాజయ్య ప్ర. కార్యదర్శి కె. సూర్యనారాయణ, అంకం అమలయ్యగార్లు సహాయకార్యదర్శులు, సాలా వెంకటనారాయణ కోశాధికారి, గడ్డం సత్యనారాయణ, మరియు కోడంగేరయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎన్నికైనారు.

మద్రాసు, ఫిబ్రవరి 1 : తిరువళ్ళిక్కేణి లోని తెలుగు మహాజన సమాజంవారి "సరస్వతి గిరి (గ్రంథాలయానికి" కానలసిన కుర్చీలు, బల్లలు, పుస్తకాలు కొనేందుకుగాను సహాయంగా కేంద్రప్రభుత్వం రు. 500 గ్రాంటుగా ఇచ్చింది.

చక్కెర సుంకపు విలువ తగ్గింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2: ఫిబ్రవరిమాసంలో మార్కెట్ లో స్వేచ్ఛగా విక్రయించే పంచదార సుంకపు విలువను క్వింటాలుకు రు. 300 నుండి రు. 295 కు తగ్గించినట్లు అధికారికంగా ప్రకటించారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, ఫిబ్రవరి 2: హైదరాబాదు అజామాబాదులోని బైలాజికల్, ఎవాన్స్ (ఇండియా) లిమిటెడ్ కంపెనీ యాజమాన్యానికి అందులో పని చేస్తున్న శ్రీ హై. మల్లేష్‌కు మధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని తీర్పు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదు కార్మిక న్యాయస్థానానికి నివేదించింది.

గుజరాత్ జిల్లా పంచాయితీల అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు

అహమ్మదాబాదు, ఫిబ్రవరి 2: గుజరాత్‌లో జిల్లా పంచాయితీల అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలు జరిగినప్పుడు కాంగ్రెస్ పక్షాలు ఇటు కాంగ్రెస్ వారికి, అటు జనతాపంటికి ఆశ్చర్యం కలిగించే విధంగా ఫలితాలు వెల్లడయినాయి. ప్రధాన సభ్యులు కాంగ్రెస్ అభ్యర్థులకు, కాంగ్రెస్ సభ్యులు ప్రధానఅభ్యర్థులకు ఓటు వేయడంలో అనుసరించిన విధంగా ఫలితాలు తారుమారైనాయి.

ప్రధాన మెజారిటీగా ఉన్న గాంధీనగర్ జిల్లా పంచాయితీ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నికైనారు. కాంగ్రెస్‌కు మెజారిటీ లభించిన జామ్‌నగర్ జిల్లాలో ప్రధాన అభ్యర్థి అధ్యక్షుడుగా ఎన్నికకాగా, ఉపాధ్యక్షుడుగా కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికైనారు.

మిగతా 16 జిల్లాలలో పరిస్థితులు పూహించిన విధంగానే ఉన్నాయి. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు రెండింటికీ కాంగ్రెస్ అభ్యర్థులు, అధికారిక మెజారిటి సాధించిన 12 జిల్లాలలో ఎన్నికైనారు. ప్రధానకు మెజారిటీ గల మిగిలిన నాలు జిల్లాలలో ప్రధాన అభ్యర్థులే అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

ఈ పదవులకు కచ్చి, రాజకోట్, జామ్‌నగర్, అహ్మదాబాద్, అమ్రేలి, భావనగర్, సురేంద్రనగర్, బనస్కాంత, ఖైరా, బరోడా, భ్రూచ్, సూరత్, బుల్సార్ జిల్లాలలో కాంగ్రెస్ అభ్యర్థులు, పంచ్‌మహల్, అహమ్మదాబాద్ మెహసాన, సబర్కాంత జిల్లాలలో ప్రధాన అభ్యర్థులు ఎన్నికైనారు.

జిల్లా పంచాయితీల అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు పూర్తి కావడంతో రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ ఎన్నికలు పూర్తి అయినట్లయింది.

కాన్పూరు, ఫిబ్రవరి 2: అయిదవ ప్రణాళిక ఆశయాలకు తెలంగా 15 వేల పోస్టాఫీసులను, నాలుగువేల అయిదు వందల పోస్టు గ్రాఫ్ ఆఫీసులను, అయిదువేల పబ్లిక్ కాల్ ఆఫీసులనూ ప్రారంభించటం జరుగుతుందని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ ఉపమంత్రి శ్రీ జగ్నాథ్ జపాడియా వెల్లడించారు.

8.3 లక్షల ఎకరాలలో హెచ్చు దిగుబడినిచ్చేజొన్న

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 8.3 లక్షల ఎకరాలలో ఎక్కువ దిగుబడి నిచ్చే రకాల జొన్నను సాగు చేయాలనుకుంటున్నారు. ఇది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జొన్న పండించబడుతున్న నిస్తీర్ణంలో మూడో వంతు కన్నా కాస్త ఎక్కువ. రబీ కాలంలో మొక్కజొన్నను సాగు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్, బీహార్, కర్నాటక, తమిళనాడులలో ఎంతో శ్రేయస్సు కలుగుతుందని, భారత వ్యవసాయ పరిశోధనా మండలి వర్గాలు చెప్పాయి. మొక్కజొన్న మామూలుగా ఖరీఫ్ పంట.

రబీ మొక్కజొన్న ఖరీఫ్ కాలంలో పండించబడే మొక్కజొన్న కన్నా ఎక్కువ దిగుబడి నిస్తుందని, రబీ కాలంలో అదే విస్తీర్ణంలో పండించబడే మరి లృణ ధాన్యం కన్నా ఎక్కువ దిగుబడి నిస్తుందని, పీడ, తుగళ్ళు బాధ లేదని ఈ వర్గాలు చెప్పాయి. ఇన్ని లాభాలు ఉండటం వల్ల రబీ కాలంలో మొక్కజొన్నలను సాగు చేయడం ఎక్కువగా పండించడానికి పథకాలను చేపట్టుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వాలు తయారు చేసిన పథకాల ప్రకారం సరిపడిన ఎక్కువ దిగుబడినిచ్చే రకాల జొన్న సాగు చేయబడే విస్తీర్ణాన్ని వచ్చే రెండేళ్ళలో బాగా విస్తరించగలరని భావించబడుతున్నది.

మద్రాస్‌లో దొంగిలించిన సొత్తు హైదరాబాద్‌లో పట్టివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 2: హైదరాబాద్ నగర పోలీసులు ఒక రాజస్థానీ అరెస్టు చేసి అతనివద్ద నుండి 465 గ్రాముల బంగారు నగలను, 7 కిలోగ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ దాదాపు 20 వేలరూపాయలని అంచనా వేయ బడింది.

మదరాసులోని లండీయారీ పేటలో నివసిస్తున్న పన్నాలాల్ అనే వ్యక్తిగృహంనుండి దొంగిలించ బడిన ఆభరణాలు ఇవి అని రాజస్థానీని ప్రశ్నించగా రెండుసార్లు పోలీసు కమీషనర్ శ్రీ శ్రీనివాస్ వెల్లడించారు.

వారపత్రికగా 'కమెండో'

హైదరాబాదు, ఫిబ్రవరి 2 : రిపబ్లిక్ దినోత్సవం రోజున 'కమెండో' వారపత్రికను ఆంధ్రజ్యోతి సంపాదకుడు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. పూర్వం పక్షపత్రికగా వెలువడుతూ, ఇప్పుడు వారపత్రికగా అభివృద్ధి చెందిన 'కమెండో' పత్రికను సంపాదకుడు శ్రీ వినుకొండ నాగరాజు శ్రీ నార్ల ఈ సందర్భంగా ఆశీర్వదించారు.

సభకు ఎక్సయిజు మంత్రి శ్రీ వి. పురుషోత్తంరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యపాత్రుడుగా స్థానిక ఆర్కిటెక్ట్ శ్రీ బి. ఎస్. రెడ్డి ప్రసంగించారు. న్యూస్ సేవర్ ఏజెంటు శ్రీ హాబీర్లం ఈ సభను ప్రారంభించడం ఒక విశేషం సంపాదకుడు శ్రీ వినుకొండ నాగరాజు స్వాగతం చెప్పారు. శ్రీ కాటగడ్డ ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2 : రెండో లోక్ సభ సభ్యుడైన శ్రీ చంద్రసుబేకాలో కొన్నాళ్ళక్రితం బరిస్పాలని ఒక గ్రామంలో సరిలేనిసంపులకు ఆరుగురు మృతిపట్టు నివారణ్ని వ్యక్తంచేస్తూ లోక్‌సభ ఒక నివేదిక సేపు సమర్పణ్ని పాటించింది.

బోనస్
ధర తగ్గించారు
ఇప్పుడు కేవలం 90 పైసలు
పన్నులు అదనం
Bonus
అత్యంత తెల్లని, కాంతి వంతమైన ఉతుకు కోసం బోనస్
లోనన్ డిటర్జెంట్ బిళ్ళ ధర తగ్గించబడింది.
ఈ అవకాశం పోనీయకండి.
కక్కువ ఖర్చుతో తెల్లని ఉతుకు:
కాంత

ఇప్పుడు సగంఖర్చుతోనే తళతళలాడే తెలుపు స్వస్తిక్

డిటెర్జెంట్ ఉతికే పౌడర్

అట్టపెట్టెలో గల పొడి స్వస్తిక్ డిటెర్జెంట్ ఉతికే పౌడర్ మీ బట్టలను తెల్లగానూ, పరిశుభ్రంగానూ చూపించి నిస్తుంది. అతిగా ధరలో లభించే బాహ్యమైన డిటెర్జెంట్ వాషింగ్ పౌడర్ల వలెనే, ఇది నీటిలో త్వరగా కరిగేందుకు వీటిగా 'స్ప్రే డ్రయింగ్' చేయబడింది. దీనికో బట్టలను ఉతికితే అవి తెల్లగా తళతళలాడుతూ ఉంటాయి. అది అన్ని రకాల నూలుబట్టలను, పిలికోస్ మరియు పైలాన్స్ మరియు మిశ్రిత దుస్తులను ఉతికేందుకు ఉపయోగి అవుతుంది. అంతేకాదు, ప్రతి 6 కి. గ్రా. ప్యాక్ పైన మీరు రూ. 6/- ఆదా చేస్తారు. 1 కి. గ్రా., ½ కి. గ్రా. పాకెట్లలో లభిస్తుంది.

ధర తక్కువలో తక్కువ, ఉతుకుతుంది ఎంతో చక్కగ.

Bhiloi-DM 9/75 ta

గరిష్ట చిల్లర ధర: 1000 గ్రాములు రు. 7–16 (స్థానిక పన్నులు అదనం)

రాష్ట్రవ్యాప్తంగా విద్యా వారోత్సవాలు

వరంగల్లు, ఫిబ్రవరి 1: నుస్కెవాక ప్రభుత్వోన్నత పాఠశాలలో జనవరి 26 నుండి 30 వరకు జరిగిన విద్యా వారోత్సవాలకు శాసనసభ్యులు శ్రీ తర్కాస్ పురుషోత్తమరావు ప్రారంభోత్సవం చేశారు.

దేశాభివృద్ధి శ్రీమతి గాంధీ ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక, రాష్ట్రంలో విద్యాభివృద్ధికి విద్యామంత్రి శ్రీ మండలి కృష్ణారావు ప్రకటించిన 12 సూత్రాల సభకం అంతా అమలు పరచాలని ఆయన ఈ ప్రారంభోత్సవ సమయంలో ఉద్ఘాటించారు.

పి. డబ్ల్యు. డి. ఇంజినీరు శ్రీ రాజారావు ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాఠశాలలో బుక్‌బాంక్‌ల ఆవశ్యకత గురించి ప్రధానోపాధ్యాయుడు శ్రీ రామలింగం ప్రసంగించారు.

శ్రీయుతులు నిలిశాల పెనకయ్య ఆసంతుల బచ్చి రాజలింగం ప్రసంగించారు.

ముగింపు సమావేశమునకు శ్రీ సయ్యద్ ఆలీ బరతార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ వి. కేశవరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శ్రీ నర్సిరెడ్డి ప్రసంగించారు.

కర్నూలు

కర్నూలు ప్రభుత్వ కళాశాలలో విద్యా వారోత్సవాలకు ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. సుబ్రహ్మణ్య శర్మ ప్రారంభోత్సవం చేశారు.

27 వ తేదీన విద్యార్థి సంక్షేమ దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యాస రచన, వక్తృత్వం పోటీలు ఏర్పాటు చేసి బహుమతులు పంచిపెట్టారు.

సాయంత్రం జరిగిన సభకు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యశర్మ అధ్యక్షత వహించారు.

గుత్తి

గుత్తి లండన్ మిషన్ బాలుర ఎలిమెంటరీ పాఠశాల యూబమాస్థం వారి ఆధ్వర్యంలో స్థానిక ఎల్. ఎం. బాలుర పాఠశాల ఆవరణలో విద్యావారోత్సవాలు నిర్వహించారు.

పాఠశాల జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ సి. మాధవవర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. సభకు శ్రీ బండి చౌడప్ప అధ్యక్షత వహించారు. శ్రీమతి ఎస్. చంద్రావతమ్మ, శ్రీయుతులు ఎ. ఖాదర్ హుసేన్, బత్తుల వెంకటరామిరెడ్డి ప్రసంగించారు. శ్రీ ఎ. ఎస్. ఎస్. ఆర్. శిభాయి వందన సమర్పణ చేశారు.

విద్యార్థి సంక్షేమ దినోత్సవం సందర్భంగా పేద విద్యార్థులకు పంకలు, పుస్తకాలు పంచిపెట్టారు. సభకు శ్రీ సై. రామచంద్రయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కె. రంగయ్యశ్రేష్ఠి బహుమతులను పంచిపెట్టారు. శ్రీమతి వి. కృపా సుజాత వందన సమర్పణ చేశారు.

గురుపీఠాల సమ్మేళన దినోత్సవానికి శ్రీ కొత్తపేట చిన్నమూబూ సుబాబ్ అధ్యక్షత వహించారు. శ్రీమతి డి. సరోజిని శిభాయి వందన సమర్పణ చేశారు.

జాతి సమైక్యతా సమావేశానికి శ్రీ ఎస్. సి. సుబ్బయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సి. యెడిలు, కె. నాగేశ్వరరావు, కె. దత్తాత్రేయశర్మ, కె. శ్రీరాములు, శ్రీమతులు ఎ. అనసూయమ్మ, బి. జ్యోతి అహల్య, ఎస్. సుస్మితమ్మ ప్రసంగించారు. శ్రీమతి మేరి జయవందన సమర్పణ చేశారు.

సమాజ సేవా దినోత్సవ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ బి. కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు హరిజనవాడను శుభ్రపరిచారు. కరస్పాండెంటు శ్రీ రెవరెండ్ కె. బసిరెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

నల్గొండ

నల్గొండ జూనియర్ కళాశాలలో విద్యా శాఖవారు ఏర్పాటుచేసిన విద్యావారోత్సవాలకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. రంగారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ప్రిన్సిపాల్ శ్రీ డి. రంగయ్య, పాటశాల గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ గణపతిరావు రాష్ట్రంలో విద్యామంత్రి ప్రకటించిన 12 సూత్రాల విద్యా ప్రణాళిక గురించి శ్రీమతి గాంధి 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక గూర్చి ప్రసంగించారు.

సభకు స్థానిక అడ్వకేట్ శ్రీ పి. వి. రంగారావు అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ అబ్దుల్ ఖాదర్ సిద్దీ స్వాగతం చెప్పారు. రామగిరి ప్రభుత్వోన్నత పాటశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

వెంకటాపురం

నూగూరు తాలూకా సత్యనారాయణపురంలో విద్యా వారోత్సవాల ముగింపు సమావేశానికి భద్రాచలం సబ్‌కలెక్టరు శ్రీ జమేందర్ సింగ్ అధ్యక్షత వహించారు.

శాసన సభ్యుడు శ్రీ నట్టా రామచంద్రం, అడిషనల్ డైరెక్టరు శ్రీమతి ఖలీజా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి ఉందల్ ఫున్నిసా బేగం, శ్రీయుతులు ఎం. ఆర్. కె. చౌదరి, సీతారామరాజు దాట్ల, పి. మాధవరావు, సి. వి. కె. రావు, శ్రీమతి వాణీ రమణరావు సభలో పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ పార్థసారథి నివేదికసమర్పించారు.

చర్ల గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గిరిజనాభ్యుదయ విద్యార్థి యువజన సంఘానికి సబ్‌కలెక్టరు శ్రీ ఇయేందర్‌సింగ్ ప్రారంభోత్సవం చేశారు. శాసనసభ్యుడు శ్రీ ఎం. రామచంద్రం, శ్రీ చందా లింగయ్య ప్రసంగించారు. ఈ యువజన సంఘానికి శంకుస్థాపన కార్యక్రమం ఎన్నుకోబడింది: అధ్యక్షులు శ్రీ కె. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు శ్రీ వి. కృష్ణమూర్తి, కార్యదర్శి శ్రీ పెంటయ్య, సహాయ కార్యదర్శులు శ్రీ ఎం. సూర్యనారాయణ, పి. మోహన్‌రావు, కోశాధికారి శ్రీ రంగయ్య, శ్రీ ఎం. పాపయ్య వందన సమర్పణ చేశారు.

కడప

విద్యావారోత్సవాలసందర్భంగా పి.డబ్ల్యు.డి. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ హెచ్. రాఘవేంద్రరావు స్థానిక ప్రభుత్వ స్త్రీల కళాశాలలో బుక్‌బాంక్‌కు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పుస్తక బాంకుకు నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు, డా, జగన్నాథరావు, జిల్లా కలెక్టరు, జిల్లాపరిషత్ చైర్మన్ 1,100 విరాళం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞత తెలిపారు.

ఈ పుస్తక బాంకు అభివృద్ధికి యు. జి. సి. రు. 6 వేలు ఇస్తుందని, ఫిబ్రవరి మూడవ వారంకు వాయిదా యూబమాన్యంవారు రు 2 వేలు ఇస్తారని ప్రిన్సిపాల్ శ్రీ సూర్యారావు తెలియజేశారు. శ్రీ ఎస్. వి. రామయ్య వందన సమర్పణ చేశారు.

అత్మకూరు

కర్నూలు జిల్లా ఆత్మకూరు గాలికం ఉన్నత పాఠశాలలో విద్యావారోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయుల—విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి డాక్టర్ పద్మజాభాచార్యులు అధ్యక్షత వహించారు.

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి సరోజినీదేవి స్వాగతం చెప్పారు. శ్రీ సుధీర భారతుల సుబ్రహ్మణ్య శర్మ, డాక్టర్ సత్యనారాయణ శర్మ, డాక్టర్ భాస్కరరావు, శివరెడ్డి, వెంకట రమణ రావు, ఎ. వి. సుబ్బయ్య, శ్యామలాదేవి ప్రసంగించారు. పదవతరగతిలో ప్రథమశ్రేణి మార్కులతో వచ్చిన విద్యార్థినికి ప్రతి సంవత్సరం బహుమతి ఇస్తానని ఈ సందర్భంగా శ్రీధరరావు నాథశర్మ వాగ్దానం చేశారు.

గద్వాల

గద్వాల బాలికోన్నత పాటశాలలో ఏర్పాటు చేసిన విద్యా వారోత్సవాలకు శాసన సభ్యులు శ్రీ పాగా పుల్లారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

స్థానిక అడ్వకేటు శ్రీ రాజేంద్రకు సభను ఆరంభించారు. వరకట్నాలు, స్త్రీల ఉద్యోగావకాశాలు, అత్యవసర పరిస్థితి, 20 సూత్రాల ఆర్థిక ప్రణాళిక మొదలైన అంశాలపై విద్యార్థినులు ప్రసంగించారు. కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

రాయచోటి

తిమ్మ సముద్రం అప్పర్ ప్రయిమరీ పాటశాలలో విద్యావారోత్సవాలకు డాక్టర్ టి. వి. రామవులు అధ్యక్షత వహించారు.

రాయచోటి సెంట్రల్ బాంకు మేనేజరు శ్రీ బి. నరసింహారెడ్డి, విద్యార్థి వినియోగ సహకార సంఘానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు సి. జనార్దనరావు, బి. పి. వెంకటకృష్ణయ్య, కె. ఆర్. చిన్నరాజు, కె. పి. సిద్దయ్య, ఎ. కొండారెడ్డి. ఎం. సి. వెంకటయ్య ప్రసంగించారు.

ఈ సందర్భంగా సమితి ప్రెసిడెంటు శ్రీ ఎ. కొండారెడ్డికి విద్యార్థులు ఘనంగా సీడ్కోలు ఇచ్చారు. సమితి అధ్యక్షుడుగా ఆయన చేసిన కృషిని వలుపురు సమునులు ప్రసంగించారు. శ్రీ సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

రాయచోటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల—విద్యార్థుల తల్లిదండ్రుల దినోత్సవానికి ప్రిన్సిపాల్ శ్రీ కె. రామారెడ్డి అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయుల తరుపున శ్రీ రాజ, సుబ్రహ్మణ్యం ప్రసంగించారు. విద్యార్థుల తల్లిదండ్రుల తరపున శ్రీయుతులు టి. చంద్రశేఖరరెడ్డి, డి. రామారావు, రాజరత్నం. సి. రామకృష్ణారెడ్డి, శ్రీమతి జనార్దనరావు. ప్రసంగించారు.

హోటళ్ళలో తినుబండారాల ధరలపై నిర్ణయం వాయిదా

విజయవాడ, ఫిబ్రవరి 1: పనివారల జీతాల పెంపుదల, విద్యుత్ చార్జీల పెంపకం ఇ. ఎస్. ఐ. సౌకర్యం విస్తరింపు మొదలైన విషయాలను హోటలు యజమానులు సబ్ కలెక్టరుకు విన్నవించగా తినుబండారాల ధరలు పునః పరిశీలించే విషయం వాయిదా వేసినట్టు సబ్ కలెక్టరు తెలియజేస్తున్నారు.

సుఖ దాంపత్య జీవితం పొందండి

భారత ప్రభ్యాత డా. రాయ్

(Govt. Regd. of Hyd. Bombay and Bhopal)

సెక్స్ స్పెషలిస్ట్‌తో సంప్రదించండి.

శుక్లస్కలనము, శీఘ్రస్కలనము, నపుంసకత్వము, హస్తప్రయోగమువలన వరమాల బలహీనత, కోల్పోయిన యౌవన జీవితము పొందండి.

సంప్రదించు వేళలు: ఉ. 8 నుండి మ. 1 వరకు, సా. 4 నుండి రాత్రి 9.30గం. వరకు

రాయ్ మెడికల్ హాల్

అలంకార్ టాకీస్ ఎదుట, గాంధీనగర్, విజయవాడ—3. ఫోన్: 74658.

ప్రకాశమైన బిల్ సర్ఫ్

తయారీలు: ఇండస్ట్రియల్ రిసెర్చికార్పొరేషన్ మదరాసు-600 041 బంగళూరు-560 003

ADWAVE/IRC/373 TEL

ఏజంట్లు: తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, జిల్లాలకు, మెస్సర్స్ శ్రీ వాసవీ ట్రేడర్స్, కె. వి. ఆర్. స్వామిరోడ్, రాజమండ్రి. కృష్ణాజిల్లా: మెస్సర్స్ మురుగన్ ఏజన్సీస్, నందిపాటివారివీధి, విజయవాడ



జగపతి పిబ్బంది సంక్షేమార్థం నిర్మించబడిన చిత్రం

జగపతిస్టాఫ్ ఎంటర్‌ప్రైజెస్

పిచ్చిమారాజు

ఈస్ట్‌మన్‌కలర్

దర్శకుడు వి. బి. రాజేంద్రప్రసాద్ B.Sc

నిర్మాతలు: పి. ఎస్. రెడ్డి ఎస్. ఎస్. రామమూర్తి

ఉచితం

1 బ్యాండ్? 1 బ్యాండ్? 1 బ్యాండ్?

సంతోష్ సాధ్

నాణ్యమైన కలకత్తా తయారీ!

3 బ్యాండ్ల ట్రాన్సిస్టర్

2 బ్యాండ్ల ట్రాన్సిస్టర్ ధరకే!

రూ 149 మాత్రమే! (పన్నులతో సహా)

నకిలీలను గురించి జాగ్రత్తపడండి! మీరు ట్రాన్సిస్టర్ కొనేముందు "సంతోష్" ట్రాన్సిస్టర్‌నే కొనాలని, కొంటున్నామని నిశ్చయించుకోండి. మీకు దగ్గర పూరిలో ఈ క్రింది అనుమతి పొందిన డీలర్‌లలో ఎవరినైనా గాని కలుసుకోండి.

అనుమతి పొందిన డీలర్లు:

★ అనంతపురం: వేణూస్ రేడియో & ఎలక్ట్రికల్స్ ★ భీమవరం: శ్రీ వెంకటేశ్వర ఏజన్సీస్, (రేడియో డివిజన్). ★ చీరాల: అమీన్ ట్రేడర్స్ ★ ఏలూరు: అమరజ్యోతి రేడియో కార్పొరేషన్. ★ గుంటూరు: రంగాలాండ్ కంపెనీ, ★ గుంతకల్: శంకర్ ట్రేడర్స్, ★ హనుమకొండ: జనకరాజ్ రేడియో హౌస్, ★ కొత్తపేట: శ్రీ వెంకటేశ్వర రేడియో సేల్స్ అండ్ సర్వీస్, ★ కర్నూలు: లక్ష్మన్న రేడియో & ఎలక్ట్రికల్స్ ★ కోదుట్ల: ఫేమస్ రేడియో హౌస్, ★ మచిలీపట్నం: రత్నం వాచ్ కంపెనీ. ★ మారుపేరు: వెంకటేశ్వర రేడియో సెంటర్, ★ నిజామాబాద్: బాలాజీ ఎలక్ట్రానిక్స్, ★ నిడదవోలు: కృష్ణా రేడియో & ఎలక్ట్రికల్ కార్నర్, ★ నర్సారావుపేట: ప్రకాశ్ రేడియో హౌస్, ★ ఒంగోలు: శ్రీనివాస రేడియో హౌస్, ★ పులివెందల: వినాయక రేడియో హౌస్, ★ రామచంద్రపురం: విజయలక్ష్మి ట్రేడింగ్ కంపెనీ, ★ రాజోలు: మీనా కార్నర్, ★ రాజమండ్రి: భాను ఎలక్ట్రికల్ అండు రేడియో ఏజన్సీస్, ★ తణుకు: ఎలక్ట్రికల్ ఎంపోరియం, ★ తెనాలి: శ్రీనివాస్ స్టోర్స్, ★ తాళ్ళపూడి: శ్రీనివాస వాడరి జనరల్ స్టోర్స్, ★ వరంగల్: నవోదయ రేడియో హౌస్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones 36992, 35867.